జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 190 , ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -05 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

## లోయలో పడిపోయిన బస్సు.. 30 మంది మృతి..!!



ఢిల్లీ : ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. 35 నుంచి 40 మంది ప్రయాణికులతో వెళుతున్న బస్సు అల్మోరా జిల్లా మార్చులాలో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 36 మంది చనిపోయినట్లు తెలుస్తోంది.మరో ఐదుగురి జాడ దొరకలేదు. ప్రమాదం జరిగిన తీరును అల్మోరా జిల్లా విపత్తు నిర్వహణాధికారి వినీత్ పాల్ వివరించారు.

## కెనడాలో హిందువులపై దాడి..ఏం జరుగుతోంది..?



హిందు సభ ఆలయంపై ఖలీస్తానీయులు దాడిచేసిన ఘటన తీవ్ర కలకలం సృష్టించింది

ఆలయాలకు అదనంగా భద్రత కల్పించాలని పలుమార్లు కెనడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు భారత్

## గెలుపెవరిది - సర్వేలు తేల్చిందేంటి..!!



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. మరి కొద్ది గంటల్లో పోలింగ్ ప్రారంభం కానుంది. అమెరికాలోని దాదాపు 25 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు ద్వారా నూతన అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు. ఇప్పటికే దాదాపు 8 కోట్ల మంది తమ ఓటు వినియోగించుకున్నారు. ఇక, చివరి నిమిషం వరకు స్వింగ్ రాష్ట్రాల్లో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు మిగతా 2లో..

## మీరు నిశ్చలంగా ఉంటానంటే... నేనే హోంశాఖ తీసుకోవాల్సి వస్తుంది



వివరాలు 2లో..

**మంత్రి వంగలపూడి అనితపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు**

- నేను హోంశాఖను తీసుకున్నానంటే... పోలీసులపై నిప్పులు చెరిగిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- సొంత నియోజకవర్గంలో పవన్ పర్యటన
- పిఠాపురం సభకు హాజరు
- పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారంటూ ఆగ్రహం
- బాధ్యతగా వ్యవహరించాలని హోంమంత్రి అనితకు సూచన
- పరిస్థితి చేయి దాటితే తాను హోం శాఖను తీసుకుంటానని వ్యాఖ్యలు

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిఠాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న దారుణమైన పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## సర్వేకు ముందు కీలక పరిణామం.. రేవంత్ రెడ్డితో ఆర్.కృష్ణయ్య భేటీ



హైదరాబాద్ :: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై బీసీ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఆర్. కృష్ణయ్యతో? పాటు పలువురు బీసీ సంఘం నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.

## కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరిన బాలుడు.. పొట్టలో 56 వస్తువులు

బ్లేడ్లు, మొలలు, బ్యాటరీలను వెలికి తీసిన వైద్యులు


ఆపరేషన్ చేసినా దక్కని బాలుడి ప్రాణాలు

ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ లో ఘటన



ఢిల్లీ : కడుపు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన బాలుడిని పరీక్షించిన వైద్యులు నివ్వెరపోయారు. స్కానింగ్ లో ఆ బాలుడి పొట్టలో పెద్ద సంఖ్యలో ఇనుప వస్తువులు మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాలకు గొప్ప వరాలు ఇస్తున్న మోడీ.. లిస్ట్ లో ఏమేం ఉన్నాయంటే?



- ఈ నేపథ్యంలో ఈసారి ప్రజల సమస్యలు, సదుపాయాలపై కేంద్రం దృష్టిపెట్టింది
- పలు రాష్ట్రాల్లో రోడ్లు, రైలు, పోర్టు కనెక్టివిటీ పెంచాలని నిర్ణయించింది
- దాదాపు 60 వేల కిలోమీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళిక సిద్ధం

## విద్యుత్ స్కామ్.. కేసీఆర్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

**కొనుగోలులో ఏ మేరకు అవకతవకలు జరిగాయి..? బాధ్యులు ఎవరు..?**

తాజాగా విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై చేపట్టిన విచారణ మాత్రం పూర్తయింది

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ఒప్పందంలో చోటుచేసుకున్న తప్పిదాలు ఏంటి.?

తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అవకతవకలు జరిగినట్లుగా కమిషన్ నిర్ధారించింది

దాంతో ప్రభుత్వ ఖజానాపై భారీగా భారం పడిందని నివేదికలో వెల్లడి



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల తరువాత బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది. ఇక అధికారం చేపట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ తనదైన శైలిలో పాలన సాగిస్తోంది. అటు పాలనలో బిజీ ఉంటూనే.. ఇటు గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది.

## "ఫిక్స్" చేసిన పవన్, ఆ వ్యాఖ్యల వెనుక- లెక్క పక్కా..!!




**పవన్ టార్గెట్ ఎవరు..?**

2లో

- అంతర్గతంగా చెప్పాల్సిన అంశాలు ఇలా ఓపెన్ గా చెప్పటం వెనుక పవన్ భారీ వ్యూహం ఉన్నట్లు కనిపిస్తోంది
- డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ ప్రభుత్వంలో శాంతి భద్రతలు సరిగా లేవనే విధంగా వ్యాఖ్యలు
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పైన విపక్షాలు పవన్ ను టార్గెట్ చేస్తున్నాయి


## డేంజర్ బెల్స్.. ఢిల్లీలో 400 మార్క్‌ను దాటిన గాలి నాణ్యత



- కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతుండటంతో గాలి నాణ్యత పూర్తిగా క్షీణించిపోతోంది
- నగరంలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 మార్క్‌ను దాటేసింది
- పలు ప్రాంతాల్లో ఏక్యూఐ రీడింగ్‌లు గరిష్ఠ సాయి 999కి చేరాయి

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి కాలుష్యం డేంజర్ బెల్స్ మోగిస్తోంది. కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతుండటంతో గాలి నాణ్యత పూర్తిగా క్షీణించిపోతోంది.

## గంటకు మూడు కోట్లు వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.. మంత్రి సీతక్క హాట్ కామెంట్స్



2లో

- సోమవారం బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవనంలో గిరిజన సంక్షేమంపై సమీక్షా సమావేశం
- గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థుల కోసం హెల్త్ మానిటరింగ్ యాప్‌ను ప్రారంభించారు
- తాను ఏ శాఖలో ఉన్నా మనసు గిరిజన సంక్షేమం మీద ఉంటుందని అన్నారు

## హైదరాబాద్ తో పోటీగా విశాఖ... బాబు మాస్టర్ ప్లాన్!

2లో

- ఏపీకి తొలి సీఎం గా అయిన నాటి నుంచి ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు
- భోగాపురం ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్రా సహా విశాఖ దశను మార్చే గేం చేంజర్
- సర్వీస్ సెక్టార్ గా ఉన్న ఐటీ పరిశ్రమలను విశాఖలో అభివృద్ధి చేయాలని చూస్తున్నారు
- పారిశ్రామికవేత్త జీఎమ్మార్ సంస్థలను కూడా ఆదర్శంగా తీసుకుని విశాఖను నంబర్ వన్ గా చేయాలని కోరారు



విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా చేయాలి అన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన. ఆయన ఆ దిశగా విభజన ఏపీకి తొలి సీఎం గా అయిన నాటి నుంచి ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు.

## పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గా

# ఐలపురం కాంతానపల్లి రోడ్ల నిర్మాణం చెయ్యండి

### డా జాడి రామరాజునేత



కన్నాయిగూడెం /నవంబర్ 04(జనం రిపోర్టర్): కన్నాయి గూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మండల సభ్యత్వ కో కన్వీనర్ జనగాం ఆనంద్ ఆధ్వర్యంలో బీజేపీ భూతు అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజునేత హాజరై మాట్లాడుతూ కన్నాయిగూడెం మండలం ములుగు జిల్లాలోనే సభ్యత్వం లో మొదటి స్థానం లో ఉండాలని అన్నారు అదేవిదంగా బీజేపీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకలు సీసీ రోడ్లు ఉచిత బియ్యం ఉజ్వల పథకం కింద ప్రతి మహిళ కు ఉచిత గ్యాస్ కనక్షన్ ఇచ్చిన విషయం ప్రజలకు చెప్పాలని అన్నారు. అదేవిదంగా ప్రధాన మంత్రి గ్రామీణ అవజ్ యోజన ద్వారా ఆర్వలైన వారికి 12 లక్షల రూపాయలు నుండి 20లక్షలు గృహనిర్మాణం కోసం ఇస్తారని అన్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చెప్పకపోవడం బాధాకర మని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజల పక్షాన బీజేపీ పార్టీ పోరాటం చెయ్యడానికి సిద్ధంగా ఉండాలని పిల్పునిచ్చారు ఇప్పటికైనా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమా శాఖ మంత్రి గా ఆదివాసీ దళిత బహుజన వర్గాల అభివృద్ధి పై చిత్త శుద్ధి ఉంటే ఐలపురం కాంతానపల్లి రోడ్లు మంజూరు చెయ్యాలని అన్నారు ఇప్పటికైనా కన్నాయిగూడెం మండల ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు ఒక్కసారి అలోచించి స్థానిక ఎన్నికల్లో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వెయ్యాలంటే తెరాస కాంగ్రెస్ పార్టీ లకు తగిన బుద్ధి చెప్పాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు ఈ సమావేశం లో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పానుగంటి సంగీత ఐలపురం బూత్ అధ్యక్షులు నాగేష్ కోడె సుధాకర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# రేపు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

### ఎంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, నవంబర్ 4 జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులు ప్రజాప్రతినిధులతో సర్వ సభ్య సమావేశం నిర్వహించాడం జరుగుతుందని మండల ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు ఎంపిపి గోము వెంకటలక్ష్మి తెలిపారు ఈకార్యక్రమంలో అధికారులు సంబంధిత దస్త్రాలతో హాజరుకావాలని ఆదేశాలు జారీచేశారు అలాగే ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొన్నలని పేర్కొన్నారు

# శివాలయం కొండ పై కార్తీక మాసం పురస్కరించుకుని తొలి సోమవారం ప్రత్యేక పూజలు

### అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు

### స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆలయ అర్చకులు కృష్ణ శర్మ



రాజవొమ్మంగి, నవంబర్ 4 జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం (శివాలయం కొండ) పై కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తొలి సోమవారం సందర్భంగా వేకువజామున నుంచి స్వామి వారి దర్శనార్థం భక్తులు పోటేత్తారు ఆలయ అర్చకులు కృష్ణ శర్మ భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు అనంతరం భక్తులు ఆలయ సమీపంలో ఉన్న జమ్మిచెట్టు,సుబ్రహ్మణ్యం స్వామి, మరిడితల్లి, దుర్గా దేవి ఆలయం, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాలను సంద ర్శించి దర్శించుకున్నారు అలాగే ఆలయ ప్రాంగణంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా రాజవొమ్మంగి సిఐ ఎన్ సన్యాసినాయుడు,ఎస్ఐ ఇ నరసింహ మూర్తి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు అలాగే నైన్టీనైన్ బిల్డింగ్స్ ఏరియాలో శ్రీ దేవీ భూదేవి సమేత కల్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కొలువై ఉన్న శివాలయం వద్ద స్వామి వారిని దర్శించుకున్నారు



# ఘనంగా కోట జన్మదిన వేడుకలు



మదాలవలస /నవంబర్ 04(జనం రిపోర్టర్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోట. గోవిందరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో వైసీపీ శ్రేణులు అభిమానులు ఆత్మీయుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కేకును కట్ చేసి గోవిందరావు పేరు పేరునా పలకరించి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభిమానులు ఆత్మీయుల ఆధరాబిమానాలే నేటికి తనను నడిపిస్తున్నాయని అన్నారు. నాలుగు మండలాలకు చెందిన వైసీపీ నాయకులు సర్పంచులు కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేసి కోట. గోవిందరావు కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అభిమానులు శ్రేయోభిలాషులు శాలువతో సత్కరించి సన్మానించి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో వైసీపీ పార్టీలో ఉన్నత స్థానాలను అలంకరించాలని పలువురు అభిమానులు ఆకాంక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

# దుర్గం శంకర్ కు ఆత్మీయ సన్మానం.....



రామగుండం /నవంబర్ 04(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా యైటింక్లెయిన్ కాలనీకి చెందిన దుర్గం శంకర్ ఎస్సీ ఎస్టీ సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్జీ-వన్ సెక్రటరీగా ఎంపికైన సందర్భం గా, సోమవారం సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు , సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో యైటింక్లెయిన్ కాలనీలోని దుర్గం శంకర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కల్సి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. దుర్గం శంకర్ ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఎస్సీ ఎస్టీ సింగరేణి ఉద్యోగుల ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా ఉండాలని తెలిపారు. అనంతరం దుర్గం శంకర్ మాట్లాడుతూ.. తనను సత్కరించినందుకు ధన్యవాదములు తెలుపుతూ, తన శక్తి వంచన మేరకు సమస్యల పరిష్కారంలో ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు దుర్గం విశ్వనాథ్, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, రాపల్లి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- చెప్పుల బజార్లో చిరు వ్యాపారులను ఛిద్రం చేశారు !
- బొడ్డుచావిడి సెంటర్లో బడావ్యాపారులకు అందలం వేశారు
- పెద్దల ఖబంద అస్తలలోఉన్న మున్సిపాల్ స్థలం లెక్క తేలుస్తారా ?
- మున్సిపాలిటీ ఆస్తులను కాపాడే నాయకులు లేరా?
- ఓట్లకోసం ఎవరి స్వార్థం వారిదేనా ??
- ఆక్రమణలు పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నా ప్రజాసంఘాలు, మేధావులు

# ఇదెక్కడి న్యాయం

## మార్జిన్ ఇవ్వకుండ తొలగింపులేంటి






(కనిగిరి నవంబర్ 3 జనంరిపోర్టర్ ): కనిగిరి మున్సిపాలిటీలో ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు మున్సిపాలిల్ అధికారులు ప్రజా ప్రతినిధులు ట్రాఫిక్ సమస్యలు నివారించేందుకు ప్రత్యేక ద్రుష్టి పెట్టారు.అందులో భాగంగా ప్రట్టణంలో ఇరుకుగా ఉండే రోడ్లను విస్తరణచేస్తున్నారు. ఈ ఇస్తారణలో పేదోడికి ఒక న్యాయం ఉన్నోడికి ఒక న్యాయం జరుగుతుంది. మున్సిపాలిటీ అధికారులు వారి స్థలం ఎంత వరకు ఉన్నది అనేది మార్కింగ్ ఇవ్వకుండా అక్రమణతొలగిస్తున్నారు. అందుకు బొడ్డిచావిడి సెంటర్ షాపుల యజమానులు అక్రమణ పనులు అడ్డుకున్నారు. నాటకీయ పరిణామాలమధ్య మళ్ళీ వెన్నకి తగ్గారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ఎక్కడున్నా బడావ్యాపారుల మధ్య ఏమి జరిగిందొ ఏమో కాని అక్రమణ గురైన మున్సిపాలిటీ స్థలాన్ని వదిలి వేసి షాపుల ముందున్న మెట్లు, రేకులు తోగించి మమ అనిపించారు. ఎందుకు అంటే బడా వ్యాపారాలు రోజుకు లక్షలలో వ్యాపారం చేసే వ్యాపారస్థులు ఉన్నారు. అంతే కాదు అటు తిడిపి, ఇటు వైసీపీ నాయకులకు పెట్టు బడి పెట్టవారు ఇక్కడ ఉండటం వలనే పూర్తిస్థాయిలో అక్రమణలు తొలగించడం లేదనే ఆరోపణలు వినపడుతున్నాయి. అందుకు ఉదాహరణ చెప్పుల బజార్ మరొకటిగా చెప్పుకోవాలి. ఎందుకంటే అక్కడ బజార్లో ఒక ప్రక్క ఒక చిరు వ్యాపారాలు ఎక్కువుగా ఉండేవారు. మరో ప్రక్క బడా వ్యాపారులు ఉన్నారు. అయితే అడా విడిగా చిరు వ్యాపారుల బడ్డి కొట్లు, తోపుడు బండ్లు వెంటనే పోలీసులను పెట్టి కాలిచేయించారు.కాని మరో ప్రక్క పెద్ద పెద్ద మిద్దెలు, బడా వ్యాపారులు షాపులు నేటికీ కదిలించలేదు. ఈసంఘటన జరిగి రెండు నేలలు కావస్తున్న చెప్పుల బజార్ లోని బడా వ్యాపారులజోలికి మున్సిపాలిటీ అధికారులు వెళ్ళలేదంటే వారి రాజకీయ పలుకుబడి ఎంత వరకు ఉందొ మనం అర్థం చేసుకోవాలి. ఇదిఇలాఉంటే కనిగిరి నియోజకవర్గం ప్రజాసంఘాల నాయకులు, పురమేధావులు కనిగిరి మున్సిపాలిటీపరిధిలో రోడ్లు, అనంతర్గతరోడ్లుకు మేజర్ మెంట్ ప్రకారం మార్జిన్ ఇచ్చి పేదోడు అయినా ఉన్నోడు అయినా తారతమ్యంలేకుండ ఆక్రమణలు తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఏపీ దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ ను కలిసిన కాలేషా



పొదిలి /నవంబర్ 04(జనం రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ. రవి ప్రకాష్ రెడ్డి గారిని కలిసి ఆంధ్రప్రదేశ్ లోని అర్హులైన దివ్యాంగులకు ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాలలో జాతీయ వికలాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అవకాశాలు కల్పించాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా గారు.. ఆంధ్రప్రదేశ్ లో ఎంతోమంది నడవలేక, కనపడక, వినపడక అర్హులైన దివ్యాంగులు ఉన్నత చదువులు చదివి దివ్యాంగుల బ్యాక్ లాక్ ఉద్యోగాలలో కొన్ని వేల మంది దరఖాస్తులు చేసుకుంటున్నా వారిలో కొంతమందికే ఉద్యోగాలు వస్తున్నాయి. సకలంగులకు ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ మరియు డైలీ వేజ్ లో ఉద్యోగాలు కల్పిస్తున్నారు అన్ని అవయవాలు సక్రమంగా ఉండి ఏ పనైనా చేసుకోగలరు అనే వారిని ప్రభుత్వం అన్ని అవకాశాలను కల్పిస్తుంది కానీ అర్హులైన దివ్యాంగులకు మాత్రం రోస్టర్ రిజర్వేషన్ ప్రకారం ప్రభుత్వ శాఖలలో మాత్రం ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ లలో దివ్యాంగులకు ఉద్యోగాలు కల్పించాలన్న స్పృహ కూడా ప్రభుత్వ అధికారులకు లేకుండా పోతుంది పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చి మరి ఆవేదన వ్యక్తం చేసుకున్న పట్టించుకున్న ప్రభుత్వ అధికారి లేదు. జిల్లాలలో దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు మాత్రం చోద్యం చూస్తున్నారు తప్పితే కనీసం వారి విధులు కూడా సక్రమంగా దివ్యాంగుల పట్ల బాధ్యతగా నిర్వర్తించటం లేదు అన్నది మాత్రం సత్యం. కొంతమంది అధికారులు మాత్రం దివ్యాంగుల పట్ల తపనతో, బాధ్యతతో ఎంతోకొంత అర్హులైన దివ్యాంగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా వారు విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నత చదువులు చదివి కనీసం అటెండర్ గానైనా ఉద్యోగం చేయటానికి దివ్యాంగులు పోటీపడుతున్నారు అంటే వారికి ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాలతోనే మా జీవితాలు బాగుపడితే చాలు ఉన్నత చదువులు చదువుకున్న ఉపయోగం లేదు అని వారిలో వారే కుమిలిపోతున్నారు. ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్క దివ్యాంగుడికి అందాలన్న ఆశయంతో పని చేస్తున్న ప్రభుత్వ అధికారులు మాత్రం దివ్యాంగుల పట్ల నిర్లక్ష్య వైఖరితో ఉన్నారనేది సత్యం. కనుక తమరైన పై విషయాలన్నిటిని సమగ్రంగా పరిశీలించి ఆంధ్రప్రదేశ్ లోని అర్హులైన దివ్యాంగులకు రోస్టర్ రిజర్వేషన్ అమలుపరిచి వారికి రావాల్సిన ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ లలో ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులకు మరియు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కలెక్టర్లకు తమరైన మా ఆవేదనను అర్థం చేసుకొని ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధూపాటి. రమణయ్య, బత్తుల సాయికుమార్, కృష్ణ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# బాధిత కుటుంబానికి "సీతారామ సేవా సమితి" చేయూత..!

### 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు వితరణ....



రామగుండం /నవంబర్ 04(జనం రిపోర్టర్): ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన గొడుగు శకుంతల కుమారుడు కుమార్ కుటుంబానికి, సోమవారం "సీతారామ సేవా సమితి" సభ్యులు చేయూతను అందించారు. గత కొద్దిరోజులుగా గొడుగు శకుంతల, ఆమె కుమారుడు, కుమార్ ఇద్దరికీ కాలుకు ఇన్ఫెక్షన్ సోకి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎలాంటి పనులు చేసుకోకుండా ఇంటికే పరిమితం కావడంతో ఇల్లు గడవడం ఇబ్బందిగా మారింది. ఈ విషయం తెలుసుకున్న "సీతారామ సేవా సమితి" అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ సేవా సమితి సభ్యులతో కలిసి ,50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందించగా, బతుకమ్మ ఛానల్ రిపోర్టర్ కంది నాగరాజు వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో "సీతారామ సేవా సమితి" సభ్యులు కంది సుజాత, మెడగొని స్వప్న, గాదం సరిత, లక్ష్మి, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించాలి: కుతుబ్




ఆత్మకూర్ వనపర్తి జిల్లా /నవంబర్ 04(జనం రిపోర్టర్): ఆత్మకూర్ మున్సి పాలిటీలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడారు. బస్టాండ్ ఆవరణ చెత్త చెదారం దుర్గంధంతో నిండి ఉందన్నారు. కరెంట్ ఆఫీస్ నుంచి పెట్రోల్ బంక్ వరకు స్తంభాలకు లైట్లు ఉన్న వెలగటం లేదన్నారు. 2, 8, పదో వార్డులో రోడ్లు డ్రైన్లు లేవన్నారు. కొత్త బస్టాండ్, కరెంట్ ఆఫీస్ ,లైబ్రరీ ,చిన్న మజీద్ ప్రాంతంలో రోడ్లు లేవన్నారు. పట్టణంలో చాలా చోట్ల వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. నాయకులు యూనుస్, శేఖర్, సమీర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు డివిజన్ ధర్నాను జయప్రదం చేయ్యండి




(కనిగిరి నవంబర్ 4 జనం రిపోర్టర్ ): ఈనెల 11వ తేదీన నెల్లూరు డివిజన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎల్ఐసి ఏజెంట్లు యూనియన్ అఖిలభారత కౌన్సిల్ సభ్యులు మరియు నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య అన్నారు .సోమవారం కనిగిరి శాటిలైట్ కార్యాలయం వద్ద ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఏఓఐ సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.నెల్లూరు. డివిజన్ కమిటీ నాయకులు పశ్యావుల వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన ఏజెంట్లు సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ ఒకటో తేదీ నుంచి ఎల్ఐసి పాలసీలలో నూతనంగా తీసుకొచ్చిన విధానాలకు వ్యతిరేకంగా ఏఓఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టాలని అఖిలభారత కమిటీ పిలుపునిచ్చారు . పిలుపు మేరకు ఈనెల 11ననెల్లూరు డివిజన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని ,ఎక్కువ సంఖ్యలో హాజరుకావాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఏజెంట్లకు కమీషన్ పెంచాలని,జిఎస్ టి పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సంఘంలో ఎఫ్ డి ఐ పరిమిత పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీమా సుగం, భీమా విస్తర్, బీమా వాహక్ ప్రతిపాదన రద్దు చేయాలని డిమాండ్ చేశారు .ఏజెంట్లకు ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి కందుకూరు బ్రాంచ్ నాయకులు మార్తాల మల్లికార్జునరెడ్డి ,భాస్కర్ ,కనిగిరి శాటిలైట్ కార్యాలయం ఏజెంట్లు వై బ్రహ్మయ్య, మీనిగ,మధు ,డి చంద్రహాస్ రెడ్డి, రాయళ్ళ సుబ్బరాయుడు, మడక వెంకటరమణ ,కైపు వెంకటేశ్వర్ రెడ్డి, ఏవి రాజశేఖర్ రెడ్డి,వికే రావు, అనూక్, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



అమరచింత వనపర్తి జిల్లా /నవంబర్ 04(జనం రిపోర్టర్): వనపర్తి జిల్లాలోని అమరచింత ఆత్మకూరు మండల కేంద్రాలలో వరి కొనుగోలు కేంద్రాలు వ ప్రారంభించి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వనపర్తి జిల్లా కార్యదర్శి సి హనుమంతు కోరారు . సోమవారం పట్టణంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రవేట్ మిల్లర్లు వ్యాపారస్తులు క్వింటాలు వడ్లను 2300 రులు కొన్న వ్యాపారస్తులు తేమశాతం పేరుతో 2000 వేలు,2100 రులుకు ఇష్టారాజ్యంగా కొంటు రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతులు వడ్లను మార్కెట్కు తీసుకొస్తే క్వింటాల్ కు రూ,2300o500 అదనంగా బోనస్ కలిపి 2800 రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. వెంటనే వరికొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వనపర్తి జిల్లా కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వనపర్తి జిల్లా కార్యదర్శి సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే రాజన్న పట్టణ కార్యదర్శి సామ్యూల్ పట్టణ కమిటీ సభ్యులు జిలాని , రామచందర్జి లు పాల్గొన్నారు.

# భైరవకోనలో కుటుంబ సమేతంగా దద్దాల ప్రత్యేక పూజలు



(కనిగిరి నవంబర్ 4 జనంరిపోర్టర్ ): కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగానియోజకవర్గంలోని సియస్ పురం మండలంలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం మైన భైరవకోనలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదయ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వర స్వామి,నగరేశ్వరస్వామిలను దర్శించుకొని కనిగిరి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అభిషేకం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారికీ ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.ఈకార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పోలు జయరామిరెడ్డి,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పండించిన పత్తి పంటను

# పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### అధికారుల నిర్లక్ష్యంతో కొనుగోలు ఆలస్యం

### జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని పత్తిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలి

### భారత రాష్ట్ర సమితి నేత రాజుల ఆశి రెడ్డి



అమరచింత (మక్తల్) వనపర్తి జిల్లా /నవంబర్ 04(జనం రిపోర్టర్): రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు రాజుల ఆశి రెడ్డి సోమవారం ఆయన కుడిగండ్ల గుడిగండ్ల లోని లక్ష్మీ కాటన్ మిల్లును బారాస నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజులు కింద మక్తల్ మండలంలోని రైతులు నేషనల్ హైవే పై గుడిగండ్ల దగ్గర ఉన్న లక్ష్మీ దుర్గకాటన్ మిల్ లో కాటన్ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించింది. ప్రభుత్వం నియమించిన వ్యవసాయ అధికారుల బృందం గ్రామాల వారీగా ఏ సర్వే నెంబర్లలో ఏ ఏ రైతులు పత్తి పండించా రో వారి లిస్టును తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించారు. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కాటన్ మిల్లు దగ్గర ప్రభుత్వం తయారుచేసిన లిస్టులో రైతుల పేర్లు సర్వే నంబర్లు లేకపోవడం వల్ల పత్తి కొనుగోలును నిరాకరిస్తున్నారు. వ్యవసాయ అధికారిని అడిగితే మార్కెట్ కమిటీ అధికారులకు పంపాము వారిని అడగండి అని చెప్తున్నారు.మార్కెటింగ్ అధికారులు మాత్రం మాకు సంబంధం లేదు వ్యవసాయాధికారులను అడగండి చెబుతూ ఒకరిపై ఒకరు బాధ్యతారాహిత్యంగా అప్లోడ్ అయిన లిస్టును మిల్లు దగ్గర ఇయ్యకుండా జాప్యం చేస్తూ గత పది రోజులుగా రైతులను నానా ఇబ్బందికి గురి చేస్తున్నారు. మిల్లు దగ్గరకు భారత రాష్ట్ర సమితి బృందం వెళ్లి రైతులందరి తరఫున వ్యవసాయ మార్కెటింగ్ అధికారులతో ఫోనులో మాట్లాడి రేపటిలోగా సమస్య పరిష్కారం చేయకపోతే రైతుల తరఫున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ గారు వెంటనే చొరవ తీసుకొని తప్పులతడకగా రూపొందించిన పంటల సాగు లిస్టును పట్టించుకోకుండా రైతు తెచ్చిన ప్రతి పత్తి పంటను పాసుబుక్కును ఎంట్రీ చేసుకొని వెంటనే కొనుగోలు చేసేటట్లు ఏర్పాట్లు చేయగలరని కోరుతున్నాము మిల్లును సందర్శించిన వారిలో భారత రాష్ట్ర సమితి బారాస నాయకులు గుడిగండ్ల కురుమయ్య తిరుపతయ్య మాజీ ఎంపీటీసీ నర్సిరెడ్డి మాజీ సర్పంచ్ కిష్టప్ప మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి లింగం గౌడ్ కాచువార్ విష్ణువర్ధన్ రెడ్డి ఎం జయానంద్ యువ నాయకుడు గార్లపల్లి నర్సింహారెడ్డి గుడిగండ్ల శివ నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



## అన్యాయం జరిగిన మహిళ కార్మికురాలికి

# నష్టపరిహారం ఇప్పించిన

### –బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...




కుత్బుల్లాపూర్ /నవంబర్ 04(జనం రిపోర్టర్): బాలానగర్ ఇండస్ట్రీ ఏరియా మాధవి నగర్ లోనీ"పావి ప్రెస్ టూల్స్ వర్క్ షాప్" లో కార్మికురాలు రూప గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... పని చేస్తుండగా కార్మికురాలు రూప కు మధ్యలో రెండు వేలు పూర్తిగా కట్ కావడంతో వర్క్ షాప్ యజమాన్యం హాస్పిటల్ కి తీసుకెళ్లి వైద్యం చేయించారు... ఆ తర్వాత కార్మికురాలు కి నష్ట పరిహారం అవి ఏవి ఇవ్వకుండా వర్క్ షాప్ యజమాన్యం నిర్లక్ష్యం చేస్తూ పంపించేవారు, ఎవరికి చెప్పినా ఎవరు ఏమి చేయరు అని కార్మికురాలని నిర్లక్ష్యం చేస్తూ మాట్లాడేవారు...రూప అనే కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికురాలు రూప కు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "పవి ప్రెస్ టూల్స్ వర్క్ షాప్" దగ్గరికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి కార్మికురాలికి రావలసిన నష్ట పరిహారం గురించి పలుమార్లు చర్చించి, కార్మికురాలు రూప కు నష్ట పరిహారం, 60,000/– రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికురాలు రూప మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## సేఫ్టీ నిబంధనలు పాటించని గోకర్ణమఠం రాయల్ మెరైన్ కంపెనీపై

# దర్యాప్తు జరిపించి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఫ్యాక్టరీల అనుమతులను రద్దు చేయాలి

### బాపట్ల జిల్లాకు ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారిని నియమించాలి



రేపల్లె /నవంబర్ 04(జనం రిపోర్టర్): బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలం గోకర్ణమఠం గ్రామంలోని రాయల్ మెరైన్ కంపెనీలో శనివారం గ్యాస్ లీకు అయి వందలాది కార్మికులు అస్వస్థతకు గురియైన టువంటి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్ కు జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రేపల్లె అసెంబ్లీ ఇన్చార్జి దోవా రమేష్ రాంజీ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య లు విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పడినటువంటి బాపట్ల జిల్లాలో కొనసాగుతున్నటువంటి పరిశ్రమలు ఎమ్ఎస్ఎంఈ 1989 చట్టం ప్రకారం నియమ నిబంధనలు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించకుండా కార్మికుల సంక్షేమంను రక్షణను విస్మరిస్తూ కనీసం సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని అటువంటి కంపెనీలపై విచారణకు ఆదేశించి చర్యలు తీసుకోవాలని కోరారు. రాయల్ మెరైన్ కంపెనీ వద్ద కనీసం కంపెనీ బోర్డును కూడా నేటి వరకు ఏర్పాటు చేయకపోవడంశోచనీయమన్నారు. బాపట్ల జిల్లాలో పరిశ్రమలను పర్యవేక్షణ చేయడానికి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారిని వెంటనే నియమించేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు సిఫార్సు చేయాలని కలెక్టర్ ను కోరారు. జిల్లాలో అనధికారికంగా చట్టాలకు వ్యతిరేకంగాకొనసాగుతున్నటువంటి పరిశ్రమలపై జై భీమ్ రావ్ భారత్ పార్టీ నిరంతర పోరాటం సాగిస్తుందని నిబంధనలు పాటించకుండా కార్మికుల సంక్షేమం రక్షణను విస్మరిస్తున్నటువంటి పరిశ్రమల అనుమతులను రద్దు చేయాలని పార్టీ అధినేత మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ద్వారా హైకోర్టులో న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పులిపాటి హేబేలు జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ వెంకటేశ్వరరావు భీమ్ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మల కోసం దాతృత్వం




నార్పల /నవంబర్ 04(జనం రిపోర్టర్): మండలం పరిధిలోని కురుగానిపల్లిలోని చెన్నకేశవ అనాధ వృద్ధాశ్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ సోమవారం దుప్పట్లు, మంకీ క్యాప్స్, వెయ్యి రూపాయల నగదును వితరణ చేసి తమ సేవ తత్వాన్ని చాటుకున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ వారు అనాధ వృద్ధుల కోసం దాతృత్వంతో దుప్పట్లు, మంకీ క్యాప్స్ వితరణ తో పాటు వెయ్యి రూపాయల ఆర్థిక సాయాన్ని అందివ్వడం పట్ల ఆశ్రమ నిర్వాహకులు స్రవంతి, చంద్రశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు గుర్రప్ప, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, కన్వీనర్ శంకర్, కో కన్వీనర్ కరుణాకర్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, శ్రీ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కు ఐదు ఫిర్యాదులు నమోదు

రేపల్లె /నవంబర్ 04(జనం రిపోర్టర్): రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నందు రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వ హించట జరిగినదని. ఈ సందర్భంగా ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ ఆర్డీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కు ఐదు ఫిర్యాదులు నమోదు అయినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు. 1)బాపట్ల జిల్లా ,రేపల్లె మండలం , రేపల్లె టౌన్ కాపురాస్తుడైన షేక్.ఆరీవుల్ల అను వారు వారికి గల భూమి ని సర్వే నెం : 142–5 ను 22 %ఖు% లిస్ట్ నుండి తొలగించవలసింది గా కోరుతూ దాఖలు చేసిన అర్జీ 2) గుంటూరు జిల్లా ,గుంటూరు పట్టణం, అరండల్ పేట, కాపురస్తుడు శ్రీ బెరక నరసింహారావు గారి కుమారుడు బెరక శ్రీనివాసరావు అనువారు ఆక్రమణకు గురైన భూమిని తనకు తిరిగి ఇప్పించవలసిందిగా కోరుతూ దాఖలు చేసిన అర్జీ 3) రేపల్లె మండలం ,తొమ్మిదో వార్డు ,నివాసి అయిన శ్రీ సీ.వీ. మోహన్ రావు అనువారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంటు మరమ్మత్తులు చేయించవలసిందిగా కోరుతూ దాఖలు చేసిన అర్జీ 4) బాపట్ల జిల్లా రేపల్లె మండలం ,రేపల్లె పట్టణం కాపురస్తుడైన పి.రవి అనువారు %దీూ%202409234424 నెంబర్ తో ఒక అర్జీని దాఖలు చేసి ఉన్నానని, సదరు అర్జీని పరిశీలన చేసి పరిష్కారం చూపవలసినదిగా కోరుతూ ఒక అర్జీ5) గ్రాడ్యుయేట్ %మీజ% అప్లికేషన్స్ ను ప్రతి తాసిల్దార్ వారి కార్యాలయం నందు నమోదు చేయించ వలసినదిగా కోరుతూ ఒక అర్జీ మొత్తం 5 అర్జీలు వచ్చినవి అని తెలిపారు వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖలకు పంపి త్వరగా తిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

## ప్యూర్ వెజ్ అయోధ్య ఉడిపి హొటల్ ప్రారంభించిన ఎం ఎల్ ఏ





పటాన్చెరు నియోజకవర్గం /నవంబర్ 04(జనం రిపోర్టర్): ఎస్ ఎన్ కాలనీ లోని పాత రాజధాని హొటల్ పక్కన మాజీ జెడ్పిటిసి కోటముల పాపి రెడ్డి షట్టర్లలో అయోధ్య ఉడిపి హొటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి పాల్గొని హొటల్ ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,మాజీ జెడ్పిటిసి పాపి రెడ్డి, పరమేష్ ,బేకు యాదయ్య, రాములు యాదవ్, మరియు అయోధ్య టిఫిన్ సెంటర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

## ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను

# విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



ఆత్మకూర్ వనపర్తి జిల్లా /నవంబర్ 04(జనం రిపోర్టర్): గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా రూ, 15000 కౌలు రైతులకు రూ ,12000 ప్రతి మహిళకు 2500 పెన్షన్ 4000 వరికి మద్దతు మద్దతు ధర 500 ఇంటర్ చదువుతున్న బాలికలకు స్కూటీ మరెన్నో హామీలలో ఏ ఒక్కటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన వనపర్తి జిల్లాఆత్మకూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ అతిగృహంలో ఆత్మకూరు మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ శ్రీ అశ్విని కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో అధికార కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరిపై విరుచుకుపడ్డారు. ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలలో వరి కొనుగోలుకేంద్రాలు ఎందుకు ప్రారంభించలేదని ఆత్మకూరు మునిసిపాలిటీలో రోడ్ మధ్యలో ఏర్పాటు చేసినటువంటి విద్యుత్ దీపాలను ఏ కారణం చేత ప్రారంభించలేదని ప్రశ్నించార పట్టణాన్ని ఎందుకు రెవిన్యూ డివిజన్ చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని పరమేశ్వర స్వామి చెరువును మినీ ట్యాంకుబండ్ గా తీర్చిదిద్దుతా అని చెప్పి ఎందుకు ఆ ఊసే ఎత్తట్లేదు.వంద పడకల దవాఖానా ఏమైంది, బస్టాండ్ పునర్నిర్మాణ మేమైందన్నారు. రోడ్ మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంబాలు మీ కార్యకర్తల ఫ్లెక్సీలు పెట్టడానికే పనికి వస్తున్నాయా ఫ్లెక్సీల మీద ఉన్న ద్యాస, మీరు ఇచ్చిన 6 గ్యారంటీలు, 66 హామీలమీద ఎందుకు లేదు రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చెయయట్లేదు.వరి మద్దతు ధర 500/– ఏమైంది అని మక్తల్ ఎమ్మెల్యే నుప్రశ్నిస్తూ, రైతుల జీవితాలతో అడుకుంటే రాబోయే రోజులల్లో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఎదురు దాడి చేస్తాయని ఈసందర్భముగా గుర్తు చేసారు. ఇప్పటికైనా ఫ్లెక్సీ ల మీద ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీల మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశ్వనీకుమార్ బిజెపి నాయకులు తమ్మలి విజయ్, అనిలుగౌడ్ బాలకృష్ణ , ఆంజనేయులు ముదిరాజ్ సురేష్ ఆనంద్ సమ్మద్ గారు,కోస్గి నాగేశ్వర్ రెడ్డి ,బాలకిష్టాపూర్ మాసన్న సుభాష్ నాయక్ గారు,సద్దలి వెంకట్రాములు బోరెల్లి రాము తది తరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కులధ్రువీకరణ జారీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి

### ఆత్మకూర్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ



ఆత్మకూరు వనపర్తి జిల్లా /నవంబర్ 04(జనం రిపోర్టర్): ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఎలాంటి పొరపాటు లేకుండా చూడాలని ఆత్మకూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు రెవెన్యూ అధికారులను కోరారు. సోమవారం ఆత్మకూరు మండలం ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు ఆత్మకూర్ తహసిల్దార్ షేక్ చాంద్ పాషా ను కలిశారు. బుధవారం నుండి నుండి తెలంగాణ ప్రభుత్వం కులగనన జరుపుతున్న దృష్ట్యా మక్తల్ నియోజకవర్గంలో వాస్తవానికి కురువ కులస్తులు మన ఆత్మకూరు మండలంలో మాదాసి కురువమని ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇట్టి విషయంలో వాస్తవానికి ఉత్తర దక్షిణ తెలంగాణలో గాని మాదాసి కురువలు లేరు. కనుక ప్రభుత్వం స్పందించి తగు విచారణ చేసి ఆరు తారీకు నుండి జరిగే కులగనన సర్వేలో నిజమైన ఎస్సీలను గుర్తించి ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చి నిజమైన ఎస్సీలకు న్యాయం చేయాలని ఆత్మకూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కమిటీ నాయకులు తహసిల్దారును కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి వనపర్తి జిల్లా అధ్యక్షులు అజ్జపాగ లక్ష్మణ్, ఆత్మకూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దండు శ్రీను, ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండలం ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుముల సోంబాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అజ్జపాగ మాసన్న, బాబు జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షుడు టి జానకి రాములు, ఆత్మకూరు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎనుముల కిషోర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బోరెల్లి రాము, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోలవరం ప్రెస్ క్లబ్ సభ్యుడు

# అప్పాజీ పుట్టినరోజు వేడుకలు





పోలవరం/నవంబర్ 04(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం ప్రెస్ క్లబ్‌లో సభ్యుడైన ఆర్ టి వి రిపోర్టర్ లంక సూర్య అప్పాజీ జన్మదిన వేడుకలను ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సోబ్బన రాజశేఖర్ బాబు మాట్లాడుతూ, అప్పాజీ నాణ్యత గల వార్తలు అందిస్తూ ప్రజలకు ఉపయోగకరమైన సమాచారం అందిస్తున్నారని, వచ్చే పుట్టినరోజుకు ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు తాళ్లపూడి. లక్ష్మణ్, జయవరపు.శేషు, జల్లేపల్లి. వెంకట చిరంజీవి, షేక్. షహింస భాష,పితల. అర్జున్, పేర్రిమిజ్జి.శ్రీనివాస్, పాల్గొని అప్పాజికి శుభాకాం క్షలు తెలిపారు.

# ఏం ఎల్ సి ఓట్లు నమోదు లో వస్తున్న సమస్యలు పరిస్కరించాలి



రేపల్లె /నవంబర్ 04(జనం రిపోర్టర్): కృష్ణా–గుంటూరు జిల్లాల శాసనమండలి, ఏం ఎల్ సి ఓట్లు చేర్పులలో వస్తున్నా సమస్యలు పరిష్కరించాలని రేపల్లె ఆర్డీవో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది... ఈసందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూలి ఆన్లైన్లో దరఖాస్తు చేస్తున్నవారిని రేపల్లె పట్టణములో బిఎల్ఓలు సచివాలయాలకు రావాలి అని బలవంతంగా పిలుస్తున్నారు,సంబంధం లేని 10వ తరగతి, ఇంటర్ డాక్యుమెంట్స్ కూడా గెజిటెడ్ సంతకాలు చేయించుకురావాలి అంటున్నారు, నిభందనల ప్రకారం ఆన్లైన్లో ఫారం18 చేసుకున్న వాళ్ల ఇళ్ళదగ్గరకు వెళ్ళి ఒరిజినల్ డాక్యుమెంట్స్ పరిశీలించాలి, లేదా గెజిటెడ్ సంతకం చేసినా డాక్యుమెంట్లు ఫోటోస్టేట్ తీసుకోవాలి.ఆ విధంగా జరిగేలాగా రేపల్లె పట్టణంలో ఆదేశాలు ఇవ్వాలి,రేపల్లె తహశీల్దారు ఆఫీసులో ఆఫ్ లెన్ అప్లికేషన్స్ ఫారం18 పూర్తిచేసుకుని తీసుకొస్తున్నవారిని మీరే ఆన్లైన్ చేసి తీసుకురండి అంటూ తిప్పి పంపిస్తున్నారు,దీనితో తప్పని పరిస్థితుల్లో 100నుంచి 150 రూ ఖర్చు చేసుకుని నెట్ సెంటర్స్ లో చేసుకొంటున్నారు,కొన్నిచోట్ల గెజిటెడ్ సంతకాలు చేసినప్పటికి నిజాంపట్నం మండలంలో కొత్తపాలెం లాంటి చోట్ల మండలస్థాయి,కాలేజీ అధ్యాపకులు లాంటి అధికారులు గెజిటెడ్ సంతకాలు మాత్రమే చెల్లుతాయంటూ ఇతర అధికారులు చేసిన వాటిని తీసుకోవటంలేదు,ఉద్యోగ ఇతర నేపధ్యాలలో అందుబాటులో లేని వారు ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టుకొంటే నేరుగా సంతకం చేయడానికి అవకాశం ఉండదు, కావున అర్జీదారుని అడ్రస్ లో అందుబాటులో ఉన్న కుంటుంబసభ్యుల ద్వారా డాక్యుమెంట్లు వెరిఫికేషన్ పూర్తి చేయాలి,ప్రతి మండల రెవిన్యూ తహశీల్దారు కార్యాలయంలో ఇంకా రెండు రోజులు మాత్రమే నవంబర్ 6 అంటే ఇంకా కేవలం రెండు రోజులు సమయం మాత్రమే ఉన్నందునా ఆఫ్లైన్ అర్జీదారులు తీసుకువచ్చే ఫామ్ 18 అప్లికేషన్స్ ఖచ్చితంగా తీసుకుని దరఖాస్తు రసీదు ఇచ్చెలాగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు,ఈ కార్యక్రమంలో సిఐటియు,విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కే.ఆశీర్వాదం,ఎల్. గోపి,కే.గోపి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం కొత్త పట్టిసీమ వనభోజన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





పోలవరం/నవంబర్ 04(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం మండలం కొత్త పట్టిసీమ గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి కార్తిక మాస సందర్భంగా వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి పాల్గొన్నారు ... ఈ కార్యక్రమంలో పోలవరం మండల నాయకులు ఘన స్వాగతం పలుకుతు ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో మండల కూటమి అధ్యక్షులు,నాయకులు జనసైనికులు వీర మహిళలు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

## నేషనల్ ఓపెన్ కరాటే లో ప్రథమ బహుమతి

# సాధించిన అబ్ కురాహ్ జరీన్ నూర్




పొన్నూరు /నవంబర్ 04(జనం రిపోర్టర్): పొన్నూరు పట్టణానికి చెందిన షేక్.అబ్ కురాహ్ జరీన్ నూర్ సోమవారం విజయవాడలో జరిగిన 23వ నేషనల్ ఓపెనింగ్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించింది.షేక్.అబ్ కురాహ్ జరీన్ నూర్ విజయవాడ లయోలా పబ్లిక్ స్కూల్ లో చదువుతూ క్రీడల పట్ల ఆసక్తితో కరాటేలో కసరత్తు చేస్తు నేషనల్ పోటీలలో పాల్గొని విజయం సాధించింది.షేక్.అబ్ కురాహ్ జరీన్ నూర్ పాఠశాల యాజమాన్యంతో పాటు పొన్నూరు పట్టణ ప్రముఖులు అభినందించారు.

## తైక్వాండో బాలికల యు -68కేజీలో విజయం సాధించిన తాళ్ళపల్లి స్నిగ్ధ ను అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండల /నవంబర్ 04(జనం రిపోర్టర్): హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి స్నిగ్ధ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహించిన తైక్వాండో బాలికల యు -68కేజీలో స్కిల్ స్ట్రోక్ స్కూల్ తరఫున 2వ బహుమతి సాధించిన సందర్భంగా నేడు హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుని పుష్పగుచ్చం అందజేసి ఎమ్మెల్యే చేతుల మీదిగా సిల్వర్ మెడల్ మరియు ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది. అనంతరం అమ్మాయి తాళ్ళపల్లి స్నిగ్ధ కి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసి అలాగే ప్రతి పోటీలో పాల్గొని విజయం సాధించవే దిశగా పట్టుదలతో ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే తెలియజేసి నా తరపున మరియు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు అనంతరం తైక్వాండో పోటీలకు పంపించి సహకరించిన వారి తండ్రి తాళ్లపల్లి వెంకటేశ్వర్లుని శాలువాతో సత్కరంచి మరిన్ని పోటీలకు పంపించే విధంగా కృషి చేయాలని



కోరటం జరిగింది.ఈ కార్యక్రమంలో జయగిరి గ్రామ పార్టీ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్, ఉప అధ్యక్షులు కసరబోయినా సుభాష్, కార్యదర్శి తోపేల రమేష్, తాళ్లపెల్లి రమేష్, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, – సెల్ అధ్యక్షులు మండల అధ్యక్షులు రామంచ దయాకర్ హసన్ పర్తి మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి లక్ష విరాళం అందించిన పూర్వ విద్యార్థి



అమరచింత వనపర్తి జిల్లా /నవంబర్ 04(జనం రిపోర్టర్): తనకు విద్యాబుద్ధులు నేర్పి ఇంతటి వాడిని చేసిన పాఠశాలకు ఏదో చేసి రుణం తీర్చుకోవాలని తపనతో పూర్వ విద్యార్థి రిటైర్డ్ కోపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ గజిటెడ్ రిజిస్టార్ ఏపూరి శ్రీనివాసులు సోమవారం తనకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను సందర్శించారు. తన సతీమణి కృష్ణవేణి అదే పాఠశాలలో హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పాఠశాల అభివృద్ధి కోసం ఎంఈఓ భాస్కర్ సింగ్ ను కలిసి చర్చించారు. అనంతరం ఆయన ఎంఈఓ కు సహచర ఉపాధ్యాయులు తన సతీమణి కృష్ణవేణి తన ఇద్దరు కూతుర్లు శిరీష అనుశ్రీ పేరున లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని ఎంతోమంది ఈ పాఠశాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని, ఇదే కోవలో పూర్వ విద్యార్థి ఏపూరి శ్రీనివాసులు స్పందించి లక్ష రూపాయలు పాఠశాల అభివృద్ధి కోసం అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. తన భర్త అందించిన ఈ డబ్బులతో పాఠశాలకు కావలసిన పరికరాలను అలాగే సభా వేదికను ఏర్పాటు చేసుకుంటామని హెచ్ఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దోమ శ్రీనివాసులు, వీణాచారి, చంద్రశేఖర్ ,అగ్రిప్ప, సుశ్రుత, సునీత, వరలక్ష్మీ, రాధిక, వెంకట కృష్ణయ్య, కల్పన, శ్రీదేవి, కృష్ణయ్య, రవికుమార్, అనురాధ, వైఢూర్యమ్మ, మంజులత పాల్గొన్నారు

## రోడ్లు,భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారి ని కలసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ,/**నవంబర్ 04(జనం రిపోర్టర్):** సోమవారం నాడు రోడ్లు, భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారి ని వారి కార్యాలయంలో కలసి నందిగామ నియోజకవర్గంలోని పలు రోడ్ల ప్రధాన సమస్యలను చర్చించి తక్షణమే వాటిపై దృష్టి కేంద్రీకరించి ప్రజల అసౌకర్యాలను తీర్చే దిశగా అధికారులను ఆదేశించవలసినదిగా శాసనసభ్యులు తంగిరాల సౌమ్య సూచన చేసి స్థానిక నేతలతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగినది.

## శాశ్వత డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాలని పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా



మొగల్తూరు/**నవంబర్ 04(జనం రిపోర్టర్):** మొగల్తూరు పంచాయతీ పరిధి ఆదర్శ నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు సోమవారం స్థానిక మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి తమ కాలనీలో శాశ్వత డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. కాలనీలో డ్రైనేజీ లేకపోవడం వల్ల వాడకం నీరు రోడ్డుపైకి చేరి అనేక మంది పిల్లలు, వృద్ధులు, స్త్రీలు అనారోగ్యల బారిన పడుతున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆదర్శనగర్ కాలనీలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలన్నారు. సమస్యతో కూడిన వినతి పత్రాన్ని మొగల్తూరు పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు కు సమర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమస్యను గ్రామ సర్పంచ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు యడ్ల చిట్టిబాబు, కాలనీ వాసులు కొల్లాటి బాబురావు,వాటాల కృష్ణ,కొప్పనాతి సాయి, చిప్పల వరలక్ష్మి,పితాని రాజారత్నం,పెమ్మడి లక్ష్మి,చిలకలపూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు లేని ఎస్టీ లకు ఆధార్ నమోదు



రేపల్లె /**నవంబర్ 04(జనం రిపోర్టర్):** ఇప్పటివరకు ఆధార్ కార్డు రేషన్ కార్డు లేని ఎస్టీలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆధార్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తాసిల్దార్ మొర్ల శ్రీనివాసరావు తెలియజేశారు సోమవారం మండలంలోని బొబ్బర్లంక, కైతపల్లి, వడ్డీ వారి పాలెం, పిరాట్లంక, విశ్వేశ్వరం గ్రామాలకు సంబంధించిన ఎస్టీ పీపుల్స్ కు ఆధార్ ఎన్రోల్మెంట్ సెంటర్ చౌడయ్యపాలెం గ్రామంలో ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఆధార్ కార్డు లేని ఎస్టి కులానికి చెందిన వారు ఆధార్ కార్డును నమోదు ఆధార్ కార్డు లేకపోతే ప్రభుత్వ పథకాలు ఏమీ వర్తించవని తెలియజేశారు ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండాలని సూచించారు ఆధార్ కార్డు సెంటర్ ను ఆయన పర్యవేక్షించడంజరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు

## సొంత కారును అంబులెన్స్‌గా ఏర్పాటు చేసి ప్రజల చేత మన్ననలు అందుకుంటున్న ఎమ్మెల్యే శిరీషదేవి భాస్కర్

ఎటపాక /**నవంబర్ 04(జనం రిపోర్టర్):** రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి విజయభాస్కర్ దంపతులు తమ నియోజకవర్గ ప్రజల పైన తమ ఔదార్యం చూపిస్తున్నారు. సొంత నిధులతో నియోజకవర్గ ప్రజల కోసం తమ సొంత కారును అంబులెన్స్‌గా ఏర్పాటు చేసి ప్రజల చేత మన్ననలు పొందుతున్నారు.అత్యవసర వైద్య సేవలు,హఠాన్మరణం, ఆసుపత్రిలో మృతి చెందినవారి మృత దేహాలను తమ ఇళ్లకు తరలించేందుకు నియోజకవర్గ ప్రజల కోసం భర్త విజయభాస్కర్ సహకారంతో వాహనాన్ని ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలో ఎటపాక మండలం నల్లకుంట పంచాయతీ,రాఘవపురం గ్రామానికి చెందిన సౌందే కాంతమ్మ (45) భర్త పేరు సత్యం,కోమాలోకి వెళ్లి చికిత్స పొందుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు.ఈ సమాచారాన్ని రాఘవపురానికి చెందిన కల్లూరి రామకృష్ణ ఎమ్మెల్యే పీఏ కి ఫోన్



చేసి తెలియపరిచారు.పీఏ ఎమ్మెల్యే శిరీష దేవి దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి సొంత అంబులెన్స్ ను కాకినాడకు పంపించి అక్కడ నుండి ఆదివారం మృతదేహాన్ని వారి స్వగ్రామం రాఘవపురంకు తరలించారు.ఎమ్మెల్యే దంపతులకు రుణపడి ఉంటాం మృతురాలి కుటుంబ సభ్యులు..పుట్టెడు దుఃఖంతో ఆపదలో ఉండి ఏ దిక్కు తోచని స్థితిలో ఉన్న మాకు ఎమ్మెల్యే శిరీషదేవి యొక్క భర్త విజయభాస్కర్ కాకినాడకు వారి సొంత అంబులెన్స్ పంపించి అక్కడ నుండి మా గ్రామానికి పార్థివదేహాన్ని తీసుకొచ్చినందుకు ఎమ్మెల్యే దంపతులకు రుణపడి ఉంటామని మృతురాలి భర్త,కుటుంబ సభ్యులు అన్నారు.ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి రాజకీయాలకు అతీతంగా నిరంతరం ప్రజల మధ్యన పనిచేస్తు ప్రజల దీవెనలు అందుకుంటున్న ఎమ్మెల్యే శిరీష దేవీ విజయ భాస్కర్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు,చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజల సమస్యలను మరియు పోలవరం ముంపు మండలాల నిర్వాసితుల సమస్యలను అసెంబ్లీలో గట్టిగా తమ స్వరాన్ని వినిపించారు.నియోజకవర్గంలో తమ సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు చేసి ఎమర్జెన్సీ సమయంలో సేవ చేస్తూ ప్రజల మనసులను గెలుచుకున్నారని టిడిపి యంగ్ లీడర్ కృష్ణవరం ఎస్ఎంసి చైర్మన్ దానే రాజు వ్యాఖ్యనించారు.

## అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయలు సహాయం




ఎటపాక /**నవంబర్ 04(జనం రిపోర్టర్):** ఎటపాక మండలం నల్లకుంట పంచాయతీ రాఘవపురం గ్రామంలో సోందే కాంతమ్మ అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది వారిది నిరుపేద కుటుంబం అని.ఈ విషయాన్ని తెలుసుకున్న జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మానవతా దృక్పథంతో కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 5000 వేల రూపాయలు. అందజేశారు ఈ కార్యక్రమంలో. కణితి మధు.మారాసు గంగాధర్ . కొమరం నాగేశ్వరరావు. గ్రామస్తులు కొరస రాజమ్మ శీలం భద్రయ్య.. పోడియం రాజ్ కుమార్ .దుర్గారావు. .కల్లూరి రామకృష్ణ. జెకె సిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజం డి ఎం హెచ్ ఓ శ్రీనివాసులు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా /**నవంబర్ 04(జనం రిపోర్టర్):** ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో గత 40 సంవత్సరాలుగా ఏఎంవో గా విధులు నిర్వహించిన ఖాజా పాషా అందరి మన్నలు పొందారని జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు ఆత్మకూర్ మాజీ ఎంపీపీ మొగిలి శ్రీధర్ గౌడ్ అన్నారు. కాజా పాషా పదవి విరమణ సభను పట్టణంలోని సాయి వాణి ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్వో మాజీ ఎంపీపీ ఆస్పత్రి సూపర్ ఇండెంట్ హరి నారాయణ ఇప్పడంపల్లి పీహెచ్సీ వైద్యులు సిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాజా పాషా రోగుల పట్ల ఎంతో ప్రేమ చూపించి వారికి చికిత్సలు చేశారని అభినందించారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత ఖాజా పాషా మాట్లాడుతూ తన విధి నిర్వహణలో ఎంతోమందికి చికిత్సలు చేశానని ఎంతమంది అంటుండడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. పదవి విరమణ చేస్తున్న సమయంలో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. సహచర్లను గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. తనను సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డిఎంహెచ్వో మాజీ ఎంపీపీ నర్సులు వైద్య సిబ్బంది పట్టణ వివిధ రాజకీయ నాయకులు కాజా పాషాను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## గుర్తుతెలియని వృద్ధుని మృత దేహం



రేపల్లె /**నవంబర్ 04(జనం రిపోర్టర్):** రేపల్లె పట్టణము లోని ప్రభుత్వ హాస్పిటల్ నందు షుమారు 60 నుండి 65 సంవత్సరములు వయస్సు గల ఒక మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడని పట్టణ సీఐ మల్లికార్జునరావు తెలియజేశారు సోమవారం ఆయన మాట్లాడుతూ చనిపోయిన వ్యక్తి వివరములు తెలియలేదు అని తెలిపారు. ఇతనికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే రేపల్లె పోలీసు స్టేషన్ ని సంప్రదించ వలసినదిగా తెలియజేశారు మృతదేహం రేపల్లె ప్రభుత్వ విషయాలలోని మార్చురీ లో ఉందని మృతుని బంధువులు ఎవరైనా ఉంటే తెలియజేయాలని ఆయన కోరారు

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధిగా దాసరి తిరుపతి నియామకం...



రామగుండం/**నవంబర్ 04(జనం రిపోర్టర్):** రామగుండం తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా నూతన కార్యవర్గం లోకి పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ పట్టణానికి చెందిన పద్మశాలి నాయకులు ,సోషల్ మీడియా వారియర్ సమాజ సేవలో ముందుండి నడిపించే సేవా గుణం కలిగిన దాసరి తిరుపతి ని, రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఆదేశం మేరకు తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తున్నామని, ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందనీ, పద్మశాలి జాతి చైతన్యం కోసం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని, చేస్తారని ఆశీస్తూ పెద్దపల్లి జిల్లా తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు ఆడెపు శంకర్ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

## అమరచింత లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవ పూజ



అమరచింత వనపర్తి జిల్లా /**నవంబర్ 04(జనం రిపోర్టర్):** అమర చింత మున్సిపాలిటీ కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్టాపన జరిగి సంవత్సరం అయినా అనే పద్యంలో సోమవారం పట్టణంలో ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వేద బ్రాహ్మణులు సాకేత్ ఆచారి బృందం చే పట్టణంలోని 10 బొడ్రాళ్ల దగ్గర అభిషేకాలు పూజలు చేశారు.అనంతరం మహంకాళి విధిలోని శివ చౌడేశ్వరి దేవాలయం దగ్గర ఉన్న ప్రధాన బొడ్రాయి దగ్గర మండపారాధన .హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ దంపతులు హాజరై హోమ పూజ లో పాల్గొన్నారు. పూజలు చేసి పూర్ణాహుతి తో ముగించారు.పట్టణంలోని 10 బొడ్రాళ్ల వద్ద దగ్గర మహిళలు పట్టణ ప్రజలు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ధర్మ కర్త మహంకాళి శ్రీనివాసులు చౌడేశ్వరి దేవాలయంలో భక్తులకు బీసీ కాలని లో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ప్రతిష్ట నిర్వాహకులు పాల్గొన్నారు.

## గోను రసూల్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన దద్దాల



(కనిగిరి నవంబర్ 4 జనంరిపోర్టర్ ): సియస్ పురం మండలం కోవిలంపాడు పంచాయతీకి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ గోను రసూల్ రెడ్డి భౌతిక కాయాన్ని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన దేవుణ్ణి ప్రదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య, గ్రామ సర్పంచ్ బుజ్జి బ్రదర్స్,మిరియం వెంకటేశ్వర్లు చౌదిరి,బక్కా భాగ్యరాజు,బక్కా దేవరాజు, సైకం ఏడుకొండలు రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి మరియు గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ



(కాకుమాను నవంబర్ 4 జనం రిపోర్టర్): మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న నిరుద్యోగులను గుర్తించి వారికి నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇవ్వటంతో పాటు జీవనోపాధి కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని జిల్లా నైపుణ్యాభివృద్ధి ఏరియా కోఆర్డినేటర్ నరేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రం స్థానిక విష్ణాలయంలో నైపుణ్య గణన సర్వే- 2024 శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. నైపుణ్య గణన సర్వే 2024 పై వివిధ అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

## కార్తీక మాసం మొదటి సోమవారం

### లింగంపల్లి గ్రామంలో సంగమేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు..!!

### ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామానికి చెందిన గంగ్యడా వెంకటేష్ అరుంధతిదంపతులు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ /**నవంబర్ 04(జనం రిపోర్టర్):** నవాబుపేట మండల పరిధిలోని లింగంపల్లి గ్రామం సంగమేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన గంగ్యడా వెంకటేష్ అరుంధతి దంపతుల ఆధ్వర్యంలో కార్తీక మాసం మొదటి సోమవారం రావడం చాలాసంతోషకరమైన దినం కావడంతో లింగంపల్లి గ్రామానికి చెందిన ప్రజలు సంగమేశ్వర మందిరం దగ్గరికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు గడప గడప నుండి వచ్చిన దంపతులు బందు మిత్రులు అందరూ హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈరోజు కార్తీకమాసం మొదటి సోమవారం రావడంతో వెంకటేష్ అరుంధతి దంపతుల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా తన సొంత గ్రామంలో కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని కుటుంబ సభ్యులు నిర్వహించాలని అనుకొని గత రెండు సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు కాబట్టి ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని. వెంకటేష్ మాట్లాడుతూ కార్తీకమాసం రావడంతో మా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రజలందరికీ ధనవంతు సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలని అనుకున్నారు. వారు అనుకున్న ఆదేశాల మేరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి హాజరైన గ్రామం ప్రజలు మరియు వివిధ గ్రామాల్లోని వచ్చిన



ఆత్మీయులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ సంగమేశ్వర ఆలయంలో భగవంతుని ఆశీర్వాదాలు వెంకటేష్ అరుంధ కుటుంబ సభ్యులకు అదేవిధంగా గ్రామ ఉండాలని వివిధ గ్రామం ప్రజలు అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పరమేష్ దంపతులు కుటుంబ సభ్యులు మరియు గ్రామ మాజీ సర్పంచ్ నరసింహులు దంపతులు మాజీ వన్ మెంబర్లు, దంపతులురామచంద్రయ్య మానెమ్మ, శ్రీశైలం లక్ష్మి, నారాయణ సంధ్య, వంశి కృష్ణ నవదీప్ శ్రావణ్ కుమార్, వినయ్ కుమార్, వేదంశి, అద్విక్ మరియు లింగంపల్లి గ్రామం పెద్దలు యువకులు నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి /**నవంబర్ 04(జనం రిపోర్టర్):** సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ . అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ . ఆర్డిఓ వాసు చంద్ర ల తో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (132) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో సత్వరమే పరిష్కరించాలని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా




పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి /**నవంబర్ 04(జనం రిపోర్టర్):** సోమవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో గ్రూప్-3 పరీక్షకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహించేందుకు 31 కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. వికారాబాద్ లో 20, తాండూర్ లో %శ్రీ%1 పరీక్ష కేంద్రాలలో మొత్తం 10,196 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్ లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట ఏర్పాట్లను చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశ అనంతరం జిల్లాసూపరింటెండెంట్ కార్యాలయంలోని పరీక్ష పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమును అడిషనల్



ఎస్పీ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు.సమీక్ష సమావేశంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేంద్ర కుమార్, అసిస్టెంట్ రీజినల్ కోఆర్డినేటర్లు అరవింద్ రెడ్డి సుధీర్, కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ లు పాల్గొన్నారు.

# కొత్త పార్టీలు పెట్టేవారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు

## సీఎం స్టాలిన్ మండిపాటు



చెన్నై : తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు విజయ్ తాజాగా జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో స్టాలిన్ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించారు. డిఎంకె ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. డీఎంకె ఎన్నికల మేనిఫెస్టో అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతో అబద్ధాలతో నిండిపోయిందని వ్యాఖ్యానించారు. అయితే విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ తాజాగా స్పందించారు. ఎన్నికల హామీలను చాలా వరకూ నెరవేర్చినట్లు స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని కొందరు వాదిస్తున్నారు. మేము చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చాం. మిగిలిని ఒకటి లేదా రెండు త్వరలోనే అమలు చేస్తాం' అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో విజయ్‌పై స్టాలిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'కొత్త పార్టీలను ప్రారంభించే వారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు. దాని గురించి మాకు ఆందోళన లేదు. విమర్శలను మేం పట్టించుకోం. వారికి సమాధానాలిచ్చి మా సమాయన్ని వృథా చేసుకోవాలనుకోవడం లేదు. ప్రజల ప్రయోజనం కోసం పనిచేయడమే మా పని. నాలుగేళ్ల ప్రభుత్వ విజయాల గురించి ఆలోచించాలని వారికి నేను వినమ్రంగా చెప్పాలనుకుంటున్నాను' అని స్టాలిన్ పేర్కొన్నారు.

# చైనా ఆట ముగిసింది?.. తయారీ రంగంలో దూసుకుపోతున్న భారత్



**న్యూఢిల్లీ,:** తయారీ రంగంలో గొప్పగా చెప్పుకునే చైనా ఇప్పుడు ఇందులో చాలా వెనుకబడిపోయింది. ఒకవైపు చైనా ఆర్థిక వృద్ధి చాలా నెమ్మదిగా ఉండగా.. భారత్‌కు శుభవార్త అందింది. హెచ్‌ఎస్‌డీసీ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం.. భారత్ యొక్క తయారీ రంగం అక్టోబర్‌లో విస్తరించింది. ఈ విషయంలో భారత్ చైనాను అధికమించిందని నివేదిక తెలిపింది. ఈ పెరుగుదలకు కారణం విదేశాల్లో భారత్ వస్తువులకు డిమాండ్ పెరిగింది. భారతదేశం ప్రపంచంలోని అనేక దేశాల నుంచి కొత్త ఆర్డర్‌లను అందుకోవడమే కాకుండా అమ్మకాలు కూడా పెరిగాయి. దీంతో అక్టోబర్‌లో ఉద్యోగాల సంఖ్య కూడా పెరిగింది. అక్టోబర్‌లో భారతదేశం ఆసియా, యూరప్, లాటిన్ అమెరికా, అమెరికా నుంచి మరిన్ని ఆర్డర్‌లను పొందింది. దీని కారణంగా తయారీ రంగం విజృంభించింది.

### భారత్ పురోగతి?

అక్టోబర్‌లో ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 57.5 పాయింట్లకు పెరిగింది. ఇది సెప్టెంబర్‌లో 56.5 పాయింట్లు గా ఉండేది. పెరుగుతున్న పీఎమ్ఐ ఆపరేటింగ్ పరిస్థితులు గణనీయంగా మెరుగుపడుతున్నాయని హెచ్‌ఎస్‌డీసీ నివేదిక స్పష్టం చేస్తోంది. మరోవైపు చైనా పీఎంఐ 50.30 పాయింట్లుగా ఉంది. అయితే.. అక్టోబర్‌లో చైనా పీఎమ్ఐలో కొంత పెరుగుదల కనిపించింది. కానీ టోటల్ పాయింట్లలో భారత్ కంటే వెనుకబడి ఉంది.

### భారతదేశంలో తయారయ్యే వస్తువులకు డిమాండ్ ..

ఇటీవలి కాలంలో భారతదేశంలో తయారైన వస్తువులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరిగింది. చాలా విదేశీ కంపెనీలు భారీ సంఖ్యలో ఆర్డర్లను బుక్ చేసుకున్నాయి. ప్రస్తుత దశలో ఆర్డర్‌ల సంఖ్య గత 20 ఏళ్లలో వచ్చిన ఆర్డర్‌ల సగటు సంఖ్యను మించిపోయింది. కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, విజయవంతమైన మార్కెటింగ్ వస్తువుల అమ్మకాలను పెంచడంలో సహాయపడిందని నివేదిక పేర్కొంది.

### ఉద్యోగుల సంఖ్య పెరుగుదల

డిమాండ్ పెరగడంతో ఉద్యోగుల సంఖ్య కూడా పెరిగింది. అంటే ఉపాధి అవకాశాలు పెరిగాయి. తాజా డేటా ప్రకారం.. తయారీదారులు అక్టోబర్‌లో అదనపు ఉద్యోగులను నియమించుకున్నారు. ఈ సంఖ్య సెప్టెంబరులో కొత్తగా తీసుకున్న ఉద్యోగుల కంటే ఎక్కువ. అక్టోబర్ డేటా సేకరణ దాదాపు 20 ఏళ్లలో అత్యధికం. భవిష్యత్ ఉత్పత్తి వాల్యూమ్‌ల గురించి భారతీయ తయారీదారులు మరింత ఆశాజనకంగా మారారని హెచ్‌ఎస్‌బీసీ నివేదిక పేర్కొంది.

# రజక వృత్తి చెరువులకు లీజులు తగ్గించాలి

## రజక సంఘం అధ్యక్షులు చాటపర్తి పోసిబాబు



జనం రిపోటర్ జీలుగుమిల్లి: ఏలూరు కలెక్టర్ ఆఫీస్ స్పందన లో జిల్లాలో రజకులకు కేటాయించిన చెరువులలో అధికారులు లీజులు రూపంలో అధిక మొత్తం లో వసూలు చేస్తున్నారని కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో రజకులు వృత్తి చేసుకునే చెరువులో అధిక మొత్తంలో లీజు కట్టాలని పంచాయతీ సెక్రెటరీ ఒత్తిడి చేస్తున్నారని ప్రభుత్వ 343 జీవోల ప్రకారం లీజు కట్టించుకొనేలా జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రీ సెల్వీ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రజక సంఘం అధ్యక్షులు చాటపర్తి పోసిబాబు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ రజక సంఘం అధ్యక్షులు రాచకొండ రత్తయ్య మోతే అప్పారావు, మోతే సోమయ్య, మోతే గంగరాజు, రాచకొండ రాఘవులు, రుద్రపాక దుర్గారావు మోతే రామారావు నిజపరపు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ నవంబర్ 4( జనం రిపోర్టర్ ): ఈనెల 6న ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని ఎంపిడివో అనురాధ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులకు ఇంటింటి సర్వే పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో అనురాధ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యమం లో పాల్గొని మాట్లాడుతూ.. శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని,ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు.శిక్షణలో నేర్చుకున్న విషయాలను మండల స్థాయిలో ఎన్యుమరేటర్లకు తెలియజేయాలని చెప్పారు.మండలలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు.సర్వే పారదర్శకంగా ఉండాలని,సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని,ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని,ఏ ఒక్క విషయంలో పొరపాటు జరగకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు.వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలని చెప్పారు.సర్వే సందర్భంగా అన్ని వివరాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రహమాన్,మాస్టర్ ట్రైనర్స్,ఉపాధ్యాయులు,ఆర్ ఐ రజిత రాణి,సీఆర్పీలు పాల్గొన్నారు.

# సర్కారు 'సంతాన' నినాదాలు



ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులు చంద్రబాబు, స్టాలిన్ ఇటీవల చేసిన తప్పుడు వ్యాఖ్యలు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించాయి. ఇద్దరు పిల్లలతో సరిపెట్టుకోవాలన్న కుటుంబ సంక్షేమ పథకానికి సంబంధించి సుదీర్ఘకాల జాతీయ ఏకాభిప్రాయానికి వ్యతిరేకంగా ఇద్దరు ముఖ్యమంత్రులు వాస్తవానికి పెద్ద కుటుంబాలను, బహు సంతానాన్ని సమర్థిస్తున్నారు. చెన్నైలోని సామూహిక వివాహ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ 'మనకు 16 మంది పిల్లలు ఉండాలని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది' అని ప్రకటించడం చర్చనీయాంశం అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా ఇద్దరు పిల్లల కన్నా ఎక్కువ సంతానవంతులైతేనే అర్హులన్న నిబంధనతో చట్టం తీసుకు రావలసి ఉందని చంద్రబాబు బాహాటంగా సమర్థించడం కూడా వివాదమవుతోంది. చంద్రబాబు ప్రకటన తరువాతనే స్టాలిన్ కూడా అదే రీతిలో బహు సంతానానికి మద్దతు పలికారు. దేశంలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు ఒకవైపు అవసరాలు తీర్చవలసి ఉండగా, మరోవైపు అభివృద్ధి లక్షాలను సాధించడానికి తులనాత్మకంగా వ్యవహరించవలసిన పరిస్థితుల్లో ఆయా ప్రకటనలు ప్రారంభంలో దారుణమైన, ఇబ్బందికరమైన వాతావరణంతోపాటు ప్రాంతీయ సంకుచిత మనస్తత్వానికి దర్పణం పట్టాయి. మొత్తం సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేటు టిఎఫ్ఆర్) ను తగ్గించడానికి కొన్ని రాష్ట్రాలు ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు ప్రయత్నిస్తున్నాయి. ఆ రాష్ట్రాల్లో కోరుకున్న 2.1 స్థాయి కన్నా సంతాన రేటు ఎక్కువగానే ఉంది. ఆ రాష్ట్రాలు ప్రజారోగ్యం, విద్య, పోషకాహార స్థాయిల్లో తగిన వనరులను ఇంకా సమకూర్చుకోవలసి ఉంది. అప్పుడే సుస్థిర జనాభాకు తగిన సహాయం అందుతుంది. ఇది ఈ ప్రకటనల వెనుక ఉన్న వాస్తవ ప్రేరణలకు మనలను తీసుకు వస్తుంది. దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందడానికి మూడు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. కేంద్ర అధికార విభజనలో కానీ, నిధుల కేటాయింపులో కానీ ఉత్తరాది రాష్ట్రాలకు, వాటి జనాభా ప్రకారం ఎక్కువ సింహభాగం దక్కడం మొదటి కారణం. జనాభా గణన తరువాత నియోజక వర్గాల పునర్విభజన జరిగితే పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ సీట్లు లభించే అవకాశం ఏర్పడడం రెండో కారణం. వయోవృద్ధుల జనాభా విషయంలో ఉత్తరాది రాష్ట్రాల్లో అసమతుల్యత కనిపించడం మూడో కారణం. రాజకీయంగా ఆధిపత్యం కలిగిన ఉత్తరాది గురించి ఉన్న భయాలు వెంటాడుతున్నాయి. పార్లమెంట్‌లో ఉత్తరాది ప్రాతినిధ్యం బాగా ఉన్నప్పటికీ, గత 77 ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాలు ఉత్తరాది కన్నా చాలా వేగంగా అభివృద్ధి చెందాయి. ఈ విషయంలో దక్షిణాది పురోగతికి సంబంధించి ఉత్తరాది వలస కార్మికులకు దక్షిణాది రాష్ట్రాలు కృతజ్ఞతలు చెప్పాల్సి ఉంటుంది. వృద్ధ జనాభా పెరుగుతుండటంపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందడానికి రూఢిగా సమాధానం చెప్పాలంటే ఎక్కువ మంది సంతానాన్ని పొందడంపై ఆధారపడి లేదు. ఉత్తరాది నుంచి వచ్చే వలస కార్మికులకు దక్షిణాది రాష్ట్రాలు వసతి కల్పించడం పైనే అసలు సమస్య ఆధారపడి ఉంది. ఇప్పటికైనా దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించే పనిలో 16 వ ఫైనాన్స్ కమిషన్ నిమగ్నమై ఉంది. దీని సిద్ధాంతం 2026 ఏప్రిల్ నుంచి అమలు లోకి రావచ్చు. ప్రస్తుత 15వ ఫైనాన్స్ కమిషన్ సూత్రం జనాభా పనితీరుకు సంబంధించి 12.5 శాతం వెయిటేజీ, జనాభా, ఏరియా విస్తీర్ణంపై చెరో 15 శాతం వంతున వెయిటేజీ, ఆదాయం తేడాల బట్టి 45% వెయిటేజీని పరిగణనలోకి తీసుకోవాలని యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల మధ్య పన్నుల నికర ఆదాయ పంపిణీ సరిగ్గా లేదన్న ఆరోపణలు గత కొంతకాలంగా వస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం నుంచి దక్కుతున్నది కేవలం 2.5 శాతమే. అయినప్పటికీ జనాభా, ఏరియా, ఆదాయ వ్యత్యాసం ప్రాతిపదికన దక్షిణాది రాష్ట్రాలకు కోత విధించాలని కేంద్రం యోచిస్తోంది. ఇది వెనుకబడిన రాష్ట్రాలకు రాయితీ కానీ, ఆర్థిక నిర్వహణకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలకు రివార్డు కానీ కాదు. 16వ ఫైనాన్స్ కమిషన్ ఈ అసమానతలను తక్షణం పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణ రాష్ట్రాల ఆందోళనలను కేంద్రం ఇప్పట్లో పరిష్కరిస్తుందన్న ఆశ కనిపించడం లేదు. అందుకనే 2026 నాటికి రాజ్యాంగ బద్ధంగా నిర్దేశించిన నియోజకవర్గ పునర్విభజన ప్రక్రియ చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గిపోవడమే కాక, నిధుల కేటాయింపులో కూడా తేడాలు వచ్చే అవకాశం కలుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. ఇందులో విపరీత పరిణామాలకు దారి తీయకుండా నియంత్రించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత.

# సోలార్ పవర్ డైరెక్టుగా స్పేస్ నుంచే

కరెంటు లేనిదే కాసేపైనా ఉండలేం.. మరి కరెంటు ఉత్పత్తి చేయాలంటే.. ఎన్నో తిప్పలు. నానాటికీ బొగ్గు కరువై థర్మల్ విద్యుత్ ఆగిపోయే పరిస్థితి. నదుల్లో నీళ్లు పారినంత సేపే జల విద్యుత్ వస్తే.. సౌర విద్యుత్ పగటి పూట మాత్రమే ఉంటుంది. కానీ భవిష్యత్తులో 24 గంటలూ సౌర విద్యుత్ పొందగలిగేందుకు బాటలు పడుతున్నాయి. పర్యావరణానికి నష్టం లేకుండా, ఇటు 24 గంటలూ కరెంటు అందించేందుకు.. అందమైన ఐస్‌ల్యాండ్ దేశం రెడీ అవుతోంది. అదెలాగో తెలుసుకుందామా..


### ఆకాశంలోనే అడ్డా వేసి..

భూమ్మీద అయితే పగటి పూట మాత్రమే సౌర విద్యుత్ ఉత్పత్తి సాధ్యం. అందులోనూ ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్య కిరణాల ధాటి తక్కువగా ఉండటం వల్ల తక్కువ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఆకాశం మేఘావృతమై ఉన్నా, సోలార్ ప్యానెల్స్ దుమ్ముపట్టినా ఇదే పరిస్థితి. దీనికి ప్రత్యామ్నాయంగా.. నేరుగా ఆకాశంలోనే ఉపగ్రహాల్లా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి చేయాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. దానివల్ల 24 గంటలూ సూర్య కిరణాలు పూర్తి స్థాయిలో ప్రసరిస్తాయి. దుమ్ము పట్టడం వంటి సమస్యేదీ ఉండదు. వచ్చిన చిక్కు ఏమిటంటే.. అక్కడ ఉత్పత్తి అయిన కరెంటును భూమ్మీదికి తేవడం ఎలాగనేదే!

1. స్పేస్‌లోని సోలార్ ప్యానళ్లపై సూర్య కిరణాలు పడతాయి.
2. వాటితో ఉత్పత్తయ్యే విద్యుత్‌ను రేడియో వేవ్స్‌గా మార్చి భూమి మీదకు పంపుతారు.
3. భూమిపై గ్రౌండ్ స్టేషన్ రేడియో వేవ్స్‌ను తిరిగి విద్యుత్‌గా మార్చి ఇళ్లకు సరఫరా చేస్తుంది.

### రేడియో తరంగాల రూపంలో పంపుతూ..

ఆకాశంలో ఏర్పాటు చేసే ప్యానల్స్ వద్ద ఉత్పత్తి అయిన కరెంటును భూమ్మీదకు తెచ్చే టెక్నాలజీని కూడా శాస్త్రవేత్తలు ఇప్పటికే రూపొందించారు. ఆ కరెంటును నిర్ణీత ఫ్రీక్వెన్సీలో రేడియో తరంగాలుగా మార్చి.. భూమ్మీద ఎంపిక చేసిన ప్రదేశంలో కేంద్రీకృతమయ్యేలా ప్రసారం చేస్తారు. ఇక్కడ ఏర్పాటు చేసే ప్రత్యేక యాంటెన్నాలు, పరికరాలు వాటిని గ్రహించి.. తిరిగి కరెంటుగా మారుస్తాయి. ఈ కరెంటును ఇళ్లకు, ఇతర అవసరాలకు ప్రసారం చేస్తారు. ఇటీవలే 'కాల్‌టెక్' అనే సంస్థ అంతరిక్షం నుంచి రేడియో తరంగాల రూపంలో పంపిన విద్యుత్‌ను భూమ్మీద ఒడిసిపట్టి.. తిరిగి విద్యుత్‌గా మార్చగలిగింది కూడా. అది ప్రయోగాత్మక పరిశీలన కాబట్టి కొన్ని మిల్లీవాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి చేశారు. ఇప్పుడు ఐస్‌ల్యాండ్‌లో పూర్తిస్థాయిలో మెగావాట్ల మేర విద్యుత్‌ను అంతరిక్షం నుంచి ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టు సిద్ధం చేస్తున్నారు.



### 'స్పేస్ సోలార్ విద్యుత్' లాభాలెన్నో..

24 గంటలూ సౌర విద్యుత్ సరఫరాకు చాన్స్.. మిగతా పునరుత్పాదక వనరులతో పోలిస్తే తక్కువ ధర ఈ స్పేస్ సోలార్ విద్యుత్ వల్ల పెద్దగా కాలుష్యం ఉండదు. ఇళ్లకు మాత్రమేగాకుండా వాహనాలు, పరిశ్రమల్లోనూ ఈ విద్యుత్ వినియోగిస్తే.. శిలాజ ఇంధనాలతో వెలువడే కాలుష్యం ముప్పు తగ్గుతుంది. ఒకసారి వ్యవస్థలను ఏర్పాటు చేస్తే సుదీర్ఘకాలం పాటు వినియోగించుకోవచ్చు. ప్రకృతి విపత్తులు వంటివి సంభవించినప్పుడు త్వరగానే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించుకోవచ్చు.

### మూడు కంపెనీలు కలసి..

యూకేకు చెందిన స్పేస్ సోలార్ సంస్థ, ఐస్‌ల్యాండ్‌కు చెందిన రేక్జావిక్ ఎనర్జీ కంపెనీ, ఐస్‌ల్యాండిక్ సస్టెయినబిలిటీ ఇనీషియేటివ్ ట్రాన్సిషన్ ల్యాబ్స్ సంస్థలతో కలసి.. అంతరిక్ష సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. తొలుత 2030 సంవత్సరం నాటికి.. 30 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. సుమారు 3వేల ఇళ్లకు ఆ విద్యుత్‌ను సరఫరా చేయాలని భావిస్తున్నారు.

### భవిష్యత్తులో గిగావాట్ల స్థాయిలో..

స్పేస్ సోలార్ సంస్థ భవిష్యత్తులో భారీ స్థాయిలో 'స్పేస్ విద్యుత్'ను ఉత్పత్తి చేసేందుకు ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం 'కాస్సియోపియా' పేరిట ప్రాజెక్టును చేపట్టనుంది. భారీ సోలార్ ప్యానళ్లతో కూడి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపి.. ఒక నెట్‌వర్క్‌గా రూపొందించాలని.. దాని నుంచి 2036 నాటికి గిగావాట్ల కొద్దీ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసింది. ''స్పేస్ సోలార్ ప్రాజెక్టు వల్ల తక్కువ ధరకే 24 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేసేందుకు వీలుంటుంది. దీనిపై రేక్జావిక్ ఎనర్జీ సంస్థతో కలసి ముందుకు వెళ్తున్నాం. సుస్థిర భవిష్యత్తుకు ఇది బాటలు వేస్తుంది..'' అని స్పేస్ సోలార్ సంస్థ కో-సీఈవో మార్టిన్ సోల్టౌ పేర్కొన్నారు.

### ఏర్పాటు, వాడకంలో ఇబ్బందులూ ఉన్నాయి?

అంతరిక్షంలో ఉపగ్రహాలు, సోలార్ ప్యానళ్ల ఏర్పాటు చాలా వ్యయంతో కూడుకున్నది. అంతరిక్షం నుంచి పంపే రేడియో వేవ్‌ల వల్ల మనుషులు, ఇతర జీవజాలంపై, వాతావరణంపై పడే ప్రభావం ఏమిటన్నది పూర్తిగా తేలాల్సి ఉంది. ప్రస్తుతమున్న టెక్నాలజీలతో ట్రాన్స్‌మిట్ అయ్యే కరెంటు తక్కువ. ఇది గణనీయంగా పెరగాల్సి ఉంది. ఆకాశం మేఘావృతమై ఉన్నప్పుడు రేడియో వేవ్‌ల ప్రసారం ఎలా ఉంటుందన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. రేడియో తరంగాలు గ్రౌండ్ స్టేషన్‌పైనే కాకుండా.. ఇతర ప్రాంతాలపైకి ఫోకస్ అయితే ప్రమాదాలు జరగవచ్చనే ఆందోళన ఉంది.


# అల లండను పురములో.. పుట్టగానే తారుమారు..

# ఐదు దశాబ్దాల తర్వాత వెలుగులోకి!

సగం జీవితం అయిపోయాక.. పెరిగిన ఇల్లే గాక పెంచిన తల్లిదండ్రులు.. తోబుట్టువులు.. ఎవరూ తనవారు కారని తెలిస్తే? ఇప్పటిదాకా ఏర్పరుచుకున్న బంధాలన్నీ అబద్ధమేనని అర్థమైతే? ఊహించడానికే కష్టంగా ఉంది కదూ! లండన్‌లో ఇద్దరు మహిళలకు అచ్చం ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ఎందుకంటే వారిద్దరూ పసికందులుగా ఉన్నప్పుడే తారుమారయ్యారు. అల వైకుంఠపురం సినిమాను తలపించే ఈ ఉదంతం లండన్లో టాకాఫ్ ద టౌన్‌గా మారిందిప్పుడు.

### డీఎన్ఏ కిట్‌తో...

2021 క్రిస్మస్. లండన్‌లోని వెస్ట్ మిడ్‌లాండ్స్‌కు చెందిన టోనీకి మిత్రులు డీఎన్ఏ హోమ్ టెస్టింగ్ కిట్ కానుకగా ఇచ్చారు. దాంతో పనేముంది లెమ్మని పక్కకు పడేశాడు. రెండు నెలల తర్వాత ఫిబ్రవరిలో కిట్ కంటపడింది. సెలవు రోజు కావడంతో టైం పాస్ కోసం తన శాంపిల్‌ను డీఎన్ఏ టెస్ట్‌కు పంపాడు. తర్వాతి ఆదివారం సాయంత్రం తల్లి జోన్‌తో ఫోన్‌లో మాట్లాడుతుండగా రిజల్ట్ మెయిల్ వచ్చింది. తన తల్లి కుటుంబం ఐర్లాండ్‌లో ఎక్కడి నుంచి వచ్చిందో దాని ఆధారంగా గుర్తించగలిగాడు. ఇంతవరకూ బాగానే ఉంది. కానీ తన చెల్లెలి పేరు చూసి షాకయ్యాడు. తన చెల్లెలు జెస్సికాకు బదులు క్లెయిర్ అనే పేరును సోదరిగా పేర్కొన్నారు. తామిద్దరి డీఎన్ఏలు పూర్తిగా సరిపోలడమే అందుకు కారణం. జెస్సికా తమకు ముగ్గురు అన్నదమ్ముళ్ల తర్వాత పుట్టిన ఏకైక అమ్మాయి. అలాంటిది తను అసలైన చెల్లె కాదని డీఎన్ఏ టెస్టు పేర్కొనడం టోనీని కలవరపరిచింది. ఏమైనా 80 ఏళ్ల తల్లికి ఈ విషయం చెప్పి ఆందోళనకు గురి చేయొద్దనుకున్నాడు. మర్నాడే క్లెయిర్‌ను సంప్రదించాడు. డీఎన్ఏ పరీక్ష రిజల్టు గురించి వివరించాడు. ''అది పొరపాటని అనుకుంటున్నా. నువ్వేమైనా తెలుసుకోగలవా?' అంటూ మెసేజ్ చేశాడు. దాంతో తను కూడా షాకైంది. ఎందుకంటే క్లెయిర్‌కు రెండేళ్ల క్రితమే ఆమె కొడుకు డీఎన్ఏ కిట్‌ను బర్త్‌డే గిఫ్ట్‌గా ఇచ్చాడు. పరీక్ష చేయించుకుంటే తల్లిదండ్రులతో తన డీఎన్ఏ అస్సలు పోలలేదు. ఈ వివరాలన్నీ టోనీతో పంచుకుందామె. ఆ క్రమంలో, జెస్సికా పుట్టిన ఆస్పత్రిలోనే క్లెయిర్ కూడా పుట్టిందని తేలింది.



### ఏం జరిగిందంటే...

జోన్ 1967లో నాలుగో కాన్పులో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. నవజాత శిశువును ఆమె కాసేపు ముద్దులాడాక సిబ్బంది పిల్లల గదిలోకి తీసుకెళ్లారు. అర్ధరాత్రి దాటాక మరో మహిళకు పుట్టిన పాపను కూడా పిల్లల వార్డుకు తీసుకెళ్లారు. అక్కడ ఇద్దరూ తారుమారయ్యారు. జోన్‌కు పుట్టిన క్లెయిర్ మరో మహిళ పొత్తిళ్లలోకి, ఆమెకు పుట్టిన జెస్సికా జోన్ చెంతకు చేరారు. పాపాయి జుత్తు రంగు నల్లగా ఉండటంతో అనుమానించినా, ముగ్గురు కొడుకుల తరువాత పుట్టిన కూతురు కావడంతో ఆ సంతోషంలో పెద్దగా పట్టించుకోలేదు.

### ఇద్దరూ నా కూతుళ్లే

ఆస్పత్రిలో తనకు తెలిసిన ఈ నిజాలను క్లెయిర్‌తో పంచుకున్నాడు టోనీ. ఆమె మర్నాడే వెళ్లి తన అసలు తల్లి జోన్‌ను, కుటుంబాన్ని కలిసింది. క్లెయిర్ రోజూ ఆ ప్రాంతం మీదుగానే ఆఫీసుకు వెళ్తుంటుంది. ఇన్నేళ్లుగా తన అసలు తల్లి అదే రూట్లో తనకు తెలియకుండా ఉంటోందని తెలుసుకుని భావోద్వేగానికి గురైంది. తన క్లెయిర్ భర్తకు, పిల్లలకు విషయం చెప్పింది. క్లెయిర్, జెస్సికా ఇద్దరూ తన కూతుళ్లేనని జోన్ చెప్పుకొచ్చింది. జెస్సికా అసలు ఏడాది ముందే మరణించింది.

### న్యాయపరమైన చిక్కులు..

తారుమారు కారణంగా క్లెయిర్, జెస్సికా పుట్టిన రోజులు మారిపోయాయి. దాంతో బర్త్ సర్టిఫికెట్ మొదలుకుని పాస్‌పోర్ట్ దాకా అన్నీ మార్చాల్సిన అవసరం వచ్చింది. ఈ నిర్వాకంపై జాతీయ ఆరోగ్య ట్రస్టు (ఎన్‌హెచ్ఎస్)కు టోనీ ఘాటుగా లేఖ రాశాడు. తప్పు ఒప్పుకున్న ట్రస్టు, వారిద్దరికీ పరిహారం ఇస్తామని ప్రకటించింది!

## టీమిండియాను పాక్ కూడా ఈజీగా ఓడిస్తుంది
### వసీం అక్రమ్ ఎగతాళి




స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను 3-0తో భారత జట్టు కోల్పోయిన సంగతి తెలిసిందే. 24 ఏళ్ల తర్వాత తొలిసారి సొంతగడ్డపై టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురై టీమిండియా ఘోర అవమానాన్ని ఎదుర్కొంటుంది. ప్రపంచంలోనే స్పిన్‌కు బాగా ఆడుతారని పేరొందిన భారత బ్యాటర్లు.. ఇప్పుడు అదే స్పిన్‌ను ఆడేందుకు భయపడుతున్నారు. ముంబై 147 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా భారత్ చేధించలేక చతికలపడింది. కివీస్ స్పిన్నర్ల దాటికి భారత బ్యాటర్లు విల్లవిల్లాడారు. భారత సెకెండ్ ఇన్నింగ్స్‌లో మొత్తం 9 వికెట్లు కివీ స్పిన్నర్లే పడగొట్టడం గమనార్హం. అయితే ఇదే అవకాశంగా తీసుకుని భారత జట్టును ఇంగ్లండ్, పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు ఎగతాళి చేస్తున్నారు. తాజాగా ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్, పాక్ దిగ్గజం వసీమ్ అక్రమ్‌లు భారత జట్టును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.

### పాక్ కూడా ఓడిస్తుంది?

మెల్‌బోర్న్ వేదికగా తొలి వన్డేలో పాకిస్తాన్, ఆస్ట్రేలియా జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో అక్రమ్,మైఖేల్ వాన్‌లు కామేంటర్‌లగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో పాక్ ఇన్నింగ్స్ సందర్భంగా వాన్ మాట్లాడుతూ.."పాకిస్తాన్-భారత్ మధ్య టెస్టు సిరీస్ జరిగితే చూడాలనుకుంటున్నాను' అని అన్నాడు. అందుకు బదులుగా అక్రమ్ "నిజంగా అలా జరిగితే చాలా బాగుంటుంది. ఇది రెండు దేశాల మధ్య స్నేహ బంధాన్ని పెంచుతుంది" అని సమాధానమిచ్చాడు. ఇక్కడవరకు అంతే బాగానే చివరిలో అక్రమ్, వాన్ తన వక్ర బుద్దిని చూపించుకున్నారు. "ఇప్పుడు స్పిన్‌పిచ్‌లపై టీమిండియాను పాక్ ఓడించగలదు" అని వాన్ వ్యాఖ్యానించాడు. అక్రమ్ కూడా అందుకు అంగీకరించాడు. "భారత్ స్పిన్‌ను ఆడటంలో ఇబ్బంది పడుతంది. కాబట్టి టర్నింగ్ వికెట్‌లపై టీమిండియాను ఓడించే అవకాశముంది. న్యూజిలాండ్ భారత జట్టును వారి స్వదేశంలోనే 3-0 తేడాతో వైట్‌వాష్ చేసింది" అని అక్రమ్ రిప్లే ఇచ్చాడు. కాగా వీరిద్దరి కామెంట్లపై భారత జట్టు అభిమానులు మండిపడుతున్నారు. ముందు మీ జట్టు సంగతి చూసుకోండి అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## పుణెరి పల్టాన్ మెరుపుల్

హైదరాబాద్, 3 నవంబర్ 2024 : పుణెరి పల్టన్ పీకెఎల్ సీజన్ 11లో నాల్గో విజయం సాధించింది. ఆదివారం గచ్చిబౌలిలోని జిఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్ లీగ్ దశ మ్యాచ్‌లో మాజీ చాంపియన్ యు ముంబాపై 35-28తో ఏడు పాయింట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కెప్టెన్ అస్లాం ఇనందార్ (10 పాయింట్లు) సూపర్ టెన్ షోతో మెరువగా.. మోహిత్ గోయత్ (9 పాయింట్లు), గౌరవ్ ఖత్రి (7 పాయింట్లు) ఆకట్టుకున్నారు. యు ముంబా తరపున అజిత్ చవాన్ (9 పాయింట్లు), మంజిత్ (6 పాయింట్లు), ఆమిర్‌మొహమ్మద్ (4 పాయింట్లు) రాణించినా ఆ జట్టుకు సీజన్లో రెండో ఓటమి తప్పలేదు. ఆరు మ్యాచుల్లో నాలుగు విజయాలతో పుణెరి పల్టన్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.

### పుణెరి పల్టాన్ మెరుపుల్



యు ముంబా, పుణెరి పల్టన్ మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. పుణెరి పల్టాన్ తొలి మూడు నిమిషాల్లో 4-0తో దూకుడు చూపించగా.. యు ముంబా నాల్గో నిమిషంలో పాయింట్ల ఖాతా తెరిచింది. యు ముంబా రెయిడర్లు మంజిత్, అజిత్ చవాన్‌లు రాణించటంతో ఆ జట్టు పుంజుకుంది. 10 నిమిషాల ఆట అనంతరం 8-7తో ఆధిక్యంలో నిలిచింది. చివరి పది నిమిషాల్లో పుణెరి పల్టన్ పుంజుకుంది. యు ముంబాను ఆలౌట్ చేసింది. అస్లాం ఇనాందార్, మోహిత్ గోయత్‌లు రెచ్చిపోవటంతో ప్రథమార్థంలో పుణెరి పల్టాన్ ఆరు పాయింట్ల భారీ ఆధిక్యం సాధించింది. విరామ సమయానికి పుణెరి పల్టన్ 22-16తో యు ముంబాపై పైచేయి సాధించింది. రెయిడింగ్‌లో యు ముంబా 14 పాయంట్లతో మెరిసింది. పుణెరి పల్టన్ రెయిడింగ్‌లో 11 పాయింట్లే సాధించింది. డిఫెండర్లు రాణించటంతో పుణెరి పల్టన్ పైచేయి సాధించింది. విరామం తర్వాత ఇరు జట్లు హెూరాహెూరీగా పోటీపడ్డాయి. తొలి పది నిమిషాల్లో పాయింట్ల కోసం ఇరు జట్లు చెమటోడ్చాయి. చెరో ఆరు పాయింట్లు సాధించచటంతో 30 నిమిషాల అనంతరం 28-22తో పుణెరి పల్టన్‌దే పైచేయిగా నిలిచింది. పుణెరి పల్టన్‌ను ఆలౌట్ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని యు ముంబా వెనుకంజలోనే కొనసాగింది. ఆఖరు వరకు జోరు కొనసాగించిన పుణెరి పల్టన్ సీజన్లో నాల్గో విజయం సాధించింది

# స్వయంకృతమే.. భారత సీనియర్ ఆటగాళ్ల ఘోరవైఫల్యం

**భారత సీనియర్ స్టార్స్ ఘోరవైఫల్యం**
**ఆరు ఇన్నింగ్స్‌లలో కలిపి 100 పరుగుల చొప్పున చేయలేకపోయిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి**
**బౌలర్లు రాణించినా కొంపముంచిన బ్యాటర్లు ఫలితమే న్యూజిలాండ్ చేతిలో అనూహ్య పరాజయం**
**తీరు మారకపోతే ఆస్ట్రేలియా గడ్డపైనా బోల్తా పడటం ఖాయం**



బెంగళూరు టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పేసర్లను ఎదుర్కోలేక టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌటైంది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో తిరిగి కోలుకునే ప్రయత్నం చేసినా మ్యాచ్ మాత్రం చేజారింది! దీంతో 36 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ జట్టు ఒక టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించింది. 'అప్పుడప్పుడు ఇలా జరగడం సహజమే' అని కెప్టెన్ అంటే... అభిమానులు కూడా అతడికి అండగా నిలిచారు. సిరీస్‌లో వెనుకబడ్డ టీమిండియా రెండో టెస్టు కోసం పుణేలో స్పిన్ పిచ్‌ను సిద్ధం చేసింది. అది ముందే పసిగట్టిన న్యూజిలాండ్ పేసర్లను పక్కన పెట్టి స్పిన్నర్లను రంగంలోకి దింపి ఫలితం రాబట్టింది. మామూలు స్పిన్నర్లను సైతం ఎదుర్కోలేకపోయిన టీమిండియా... ఈసారి తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకు ఆలౌట్ కాగా... మరో ఓటమి తప్పలేదు. ఈ విజయంతో భారత గడ్డపై న్యూజిలాండ్ జట్టు తొలిసారి టెస్టు సిరీస్ గెలిచింది. కనీసం మూడో టెస్టులోనైనా భారత జట్టు విజయం సాధించక పోతుందా అని ఆశపడ్డ అభిమానులకు వాంఖడే స్టేడియంలోనూ గుండెకోత తప్పలేదు. 147 పరుగుల లక్ష్యఛేదనలో టీమిండియా 121 పరుగులకే పరిమితమై సిరీస్‌లో క్లీన్‌స్వీప్‌నకు గురైంది. ఒకవైపు మ్యాచ్ మ్యాచ్‌కూ పరిణతి చెందుతూ ముందుకు సాగిన న్యూజిలాండ్ మ్యాచ్‌కు ఒకటి చొప్పున ఘనతలు ఖాతాలో వేసుకుంటే... టీమిండియా మాత్రం చెత్త రికార్డు లిఖించుకుంది. ఇంత జరిగిన తర్వాత కూడా ఆత్మపరిశీలన చేసుకోకుండా అంతకుమించిన పొరబాటు మరొకటి ఉండదు! విదేశాల్లో ప్రదర్శనల సంగతి పక్కన పెడితే... స్వదేశంలో టీమిండియాకు తిరుగులేదనేది జగమెరిగిన సత్యం. పుష్కరకాలంగా దీనికి మరింత బలం చేకూర్చుతూ భారత జట్టు... ప్రత్యర్థులపై సంపూర్ణ ఆధిపత్యం కనబరుస్తూ వరుస సిరీస్‌లు గెలుస్తూ వస్తోంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్ ఇలా ప్రత్యర్థులు మారుతున్నారు తప్ప ఫలితం మాత్రం మారలేదు. ఈ జోరుతోనే వరుసగా రెండుసార్లు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ఆడిన భారత్... ముచ్చటగా మూడోసారీ తుదిపోరుకు అర్హత సాధించడం ఖాయమే అనిపించింది. 12 ఏళ్లుగా స్వదేశంలో పరాజయం ఎరగకుండా జైత్రయాత్ర సాగిస్తున్న టీమిండియా... ఈ క్రమంలో వరుసగా 18 టెస్టు సిరీస్‌లు గెలిచి రికార్డు సృష్టించింది. ఇదే జోష్‌లో ముచ్చటగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుతుందనుకుంటున్న దశలో న్యూజిలాండ్ జట్టు సమష్టి ప్రదర్శనతో చెలరేగి టీమిండియాను నేలకు దించింది. మెరుగైన వ్యూహాలకు, మెరికల్లాంటి ప్లేయర్లు తోడైతే భారత్‌ను భారత్‌లో ఓడించడం పెద్ద కష్టం కాదని కివీస్ ప్లేయర్లు నిరూపించారు. ఇన్నాళ్లు భారత ప్లేయర్ల ప్రధాన బలమనుకున్న స్పిన్‌తోనే టీమిండియాను ఎలా దెబ్బకొట్టవచ్చో న్యూజిలాండ్ అచరణలో చూపింది. శ్రీలంకలో క్లీన్‌స్వీప్‌నకు గురై... కనీసం ఒక్క మ్యాచ్ గెలిచినా చాలు అనే స్థితిలో భారత్‌లో అడుగు పెట్టిన న్యూజిలాండ్ ఒక్కో మెట్టు ఎక్కుతూ సిరీస్ క్లీన్‌స్వీప్ చేస్తే... అదే సమయంలో చేసిన తప్పులే మళ్లీ మళ్లీ చేస్తూ టీమిండియా 91 ఏళ్ల తమ టెస్టు చరిత్రలో గతంలో ఎన్నడూ లేని చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఆత్మవిశ్వాసం కోల్పోయిన దశలో భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్... అత్యద్భుత ప్రదర్శనతో టీమిండియాపై సిరీస్ క్లీన్‌స్వీప్ చేసింది. తమ ప్రధాన ఆటగాడు కేన్ విలియమ్సన్ లేకుండానే భారత్‌పై కివీస్ సంపూర్ణ ఆధిపత్యం కనబర్చితే... రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి ప్రపంచ స్థాయి బ్యాటర్లున్న టీమిండియా మాత్రం నాసిరకం ఆటతీరుతో ఉసూరుమనిపించింది.



### ఆ ఏకాగ్రత ఏది?

సుదీర్ఘ ఫార్మాట్‌లో సంయమనం ముఖ్యం అనేది మరిచిన భారత ప్లేయర్లు... క్రీజులోకి అడుగు పెట్టడంతోనే భారీ షాట్లకు పోయి వికెట్ సమర్పించుకోవడం చూస్తుంటే మనవాళ్లు టి20ల మాయలో పడ్డట్లు కనిపిస్తోంది. ఇదే నిజం అనుకుందాం అంటే ముంబై టెస్టులో 147 పరుగుల లక్ష్యఛేదనలో తలా రెండు భారీ షాట్లు ఆడిన టీమిండియా గెలవాల్సింది కానీ అదీ జరగలేదు. తొలి ఇన్నింగ్స్‌లో మరి కాసేపట్లో ఆట ముగుస్తుందనగా లేని పరుగుకు ప్రయత్నించి రనౌట్ అయిన కోహ్లి... రెండో ఇన్నింగ్స్‌లో అసలు నిలిచే ప్రయత్నం కూడా చేయలేకపోగా... రెండు ఫోర్లు బాదిన రోహిత్ అదే జోష్‌లో మరో చెత్త షాట్ ఆడి అప్పనంగా వికెట్ సమర్పించుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో గొప్ప పోరాట పటిమ చూపిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా టర్న్ అయిన బంతికి బౌల్డ్ కాగా... యశస్వి వికెట్ల ముందు దొరికిపోయాడు. మిడిలార్డర్‌లో ఆకట్టుకుంటాడనుకున్న సర్ఫరాజ్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ విఫలమయ్యాడు. పంత్ ఒక్కడే సిరీస్ మొత్తం నిలకడ కనబర్చాడు. పక్కా గేమ్ ప్లాన్‌తో బరిలోకి దిగితే ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరుగులు రాబట్టడం పెద్ద కష్టం కాదని పంత్ నిరూపించాడు. ఇక మన స్పిన్నర్లు విజృంభిస్తారు అనుకొని సిద్ధం చేసిన పిచ్‌లపై ప్రత్యర్థి అనామక స్పిన్నర్లు వికెట్ల పండగ చేసుకుంటుంటే... అనుభవజ్ఞులైన మనవాళ్లు మాత్రం కింద వరుస బ్యాటర్లను సైతం అడ్డుకోలేక ధారాళంగా పరుగులు ఇచ్చుకున్నారు. ఎలాంటి పిచ్‌పైనైనా మొండిగా నిలబడి పోరాడగల చతేశ్వర్ పుజారా, రహానే వంటి ఆటగాళ్లు లేని లోటు ఈ సిరీస్‌తో స్పష్టం కాగా... ఆస్ట్రేలియా పర్యటనకు ముందు టీమిండియాకు ఈ సిరీస్ చాలా పాఠాలు నేర్పింది. ఈ జట్టుతోనే ఆసీస్ టూర్‌కు వెళ్లనున్న టీమిండియా... లోపాలను అధిగమించకపోతే 'బోర్డర్-గవాస్కర్' ట్రోఫీని నిలబెట్టుకోవడం ఎంత కష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

### గంభీర్‌కు అగ్ని పరీక్ష

హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ఆటతీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ స్థానంలో గంభీర్ కోచింగ్ పగ్గాలు అందుకున్న తర్వాత శ్రీలంక చేతిలో వన్డే సిరీస్ కోల్పోయిన భారత్... ఇప్పుడు స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో టెస్టు సిరీస్‌లో క్లీన్‌స్వీప్‌నకు గురైంది. ఆస్ట్రేలియా పర్యటనలో జట్టు ప్రదర్శన ఇలాగే సాగితే కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు గౌతమ్ గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి పెరగడం ఖాయం. న్యూజిలాండ్ చేతిలో సిరీస్ పరాజయానికి తనదే పూర్తి బాధ్యత అని రోహిత్ ఎంత చెబుతున్నా... మేనేజ్‌మెంట్ వ్యూహాల లోపం స్పష్టంగా కనిపిస్తోంది. చివరి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ప్రధాన ప్లేయర్లే తడబడుతున్న సమయంలో సిరాజ్‌ను నైట్ వాచ్‌మన్‌గా పంపిన మేనేజ్‌మెంట్... మిడిలార్డర్‌లో అనుభవమున్న 'లోకల్ బాయ్' సర్ఫరాజ్ ఖాన్‌ను ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు దింపింది. ఇవే కాకుండా గతంలో ద్రవిడ్ ప్రాక్టీస్ విషయంలో చాలా పకడ్బందీగా ఉండేవాడని పలువురు ప్లేయర్లు అభిప్రాయపడగా... గంభీర్‌లో ఆ తీవ్రత లోపించిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మొత్తానికి రాబోయే ఆస్ట్రేలియా పర్యటన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలతోపాటు హెడ్ కోచ్ గంభీర్‌లకు అగ్ని పరీక్షగా నిలువనుంది.



## చాలా బాధగా ఉంది..
## ఓటములకు నాదే బాధ్యత





సొంతగడ్డపై టీమిండియాకు న్యూజిలాండ్ చేతిలో ఊహించని పరాభవం ఎదురైంది. ఒకటి కాదు రెండు కాదు మొత్తంగా మూడు మ్యాచుల్లోనూ ఓడి.. వైట్ వాష్‌కు గురైంది. ముంబై వేదికగా జరిగిన ఆఖరి టెస్టులో 147 పరుగుల టార్గెట్ ను కూడా టీమిండియా ఛేజ్ చేయలేకపోయింది. దీంతో 25 పరుగుల తేడాతో భారత జట్టు ఓటమి పాలైంది. పంత్(64) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. లేదంటే భారత్ కనీసం 100 పరుగుల మార్క్ కూడా దాటలేకపోయింది. కాగా స్వదేశంలో రెండు కంటే ఎక్కువ టెస్టుల్లో టీమిండియా ఇలా వైట్ వాష్ కావడం చరిత్రలోనే తొలిసారి. ఇక ఈ ఘోర ఓటమిపై మ్యాచ్ అనంతరం భారత కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. తమ ఓటమికి కారణం బ్యాటింగ్ వైఫల్యమేనని శర్మ అంగీకరించాడు.

### పూర్తి బాధ్యత నాదే: రోహిత్ శర్మ

"ఈ పరాజయాన్ని జీర్ణించుకోవడం కష్టం. నా కెరీర్‌లో ఇదే అధమ దశ. టెస్టు సిరీస్ పరాజయానికి కెప్టెన్‌గా పూర్తి బాధ్యత నాదే. జట్టుగా అత్యుత్తమ ప్రదర్శన చేయలేకపోయాం. గెలుస్తామనుకున్న మ్యాచ్‌ను కోల్పోయాం. మా స్థాయికి తగ్గ క్రికెట్‌ను ఆడలేదు. బెంగళూరు, పుణే టెస్టుల్లో మొదటి ఇన్నింగ్స్‌ల్లో తగిన స్కోర్లు చేయలేక వెనుకబడ్డాం. మూడో మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించి కూడా స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోవడం బాధిస్తోంది. బ్యాటర్‌గా మెరుగైన ప్రదర్శన చేయలేకపోయా. సారథిగానూ జట్టును విజయం దిశగా నడిపించలేకపోయా. న్యూజిలాండ్ జట్టు మెరుగైన ప్రదర్శన కనబర్చింది. బ్యాటింగ్‌కు క్లిష్టతరమైన పిచ్‌పై యువ ఆటగాళ్లు శుబ్‌మన్ గిల్, రిషబ్ పంత్ చక్కటి ప్రదర్శన కనబర్చారు. ఇక నా దృష్టి అంతా ఆస్ట్రేలియా సిరీస్‌పైనే. దాని తర్వాత ఏం జరుగుతుంది అనేది పక్కన పెట్టి ఆసీస్‌పై మెరుగైన ప్రదర్శన చేయడానికి ప్రయత్నిస్తాం. గత రెండు పర్యటనల్లోనూ ఆసీస్‌పై సిరీస్‌లు గెలిచాం. ఈసారి కూడా మెరుగైన ఆటతీరు కనబరుస్తామనే నమ్మకముంది అని పోస్ట్ మ్యాచ్ ప్రేజెంటేషన్‌లో రోహిత్ పేర్కొన్నాడు.

## రిషబ్ పంత్‌కు రూ. 50 కోట్లు!?

ముంబై వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టెస్టులో 25 పరుగుల తేడాతో టీమిండియా పరాజయం పాలైన విషయం విధితమే. అయితే ఈ మ్యాచ్‌లో భారత ఓటమి చవిచూసినప్పటకి.. స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ మాత్రం తన విరోచిత పోరాటంతో ఆకట్టుకున్నాడు. విరాట్ కోహ్లి, గిల్, జైశ్వాల్ వంటి స్టార్ ప్లేయర్లు కివీస్ స్పిన్నర్ల వలలో చిక్కుకున్న విలవిల్లాడిన చోట రిషబ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ భారత్ డగౌట్‌లో ఆశలు రేకెత్తించాడు. కానీ అనూహ్యంగా పంత్ ఔట్ కావడంతో మ్యాచ్ భారత్ చేజారిపోయింది. సెకెండ్ ఇన్నింగ్స్‌లో 57 బంతులు ఎదుర్కొన్న పంత్ 9 ఫోర్లు, 1 సిక్సర్‌తో 64 పరుగులు చేసి ఔటయ్యాడు. కివీస్ సిరీస్ అసాంతం పంత్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 89.38 స్ట్రైక్ రేటుతో పంత్ 261 పరుగులు చేశాడు. ఈ నేపథ్యంలో రిషబ్ పంత్‌పై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ ప్రశంసల వర్షం కురిపించాడు. పంత్ బ్యాటింగ్ టెక్నిక్‌ను బాసిత్ అలీ మెచ్చుకున్నాడు. అదేవిధంగా ఐపీఎల్-2025 మెగా వేలంలో పంత్ రూ. 50 కోట్ల భారీ ధరకు అమ్ముడుపోతాడని అలీ జోస్యం చెప్పాడు.

### రూ. 50 కోట్లు ఇవ్వాలి..

"రిషబ్ పంత్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ వికెట్‌పై మిగితా ప్లేయర్లంతా ఇబ్బంది పడితే పంత్ ఒక్కడే ప్రత్యర్థి బౌలర్లను ఎటాక్ చేశాడు. అతడు ఫ్లాట్ పిచ్‌పై ఆడుతున్నట్లు బ్యాటింగ్ చేశాడు. అతడి షాట్ సెలక్షన్ గురుంచి ఎంతచెప్పుకున్న తక్కువే. అతడు ఎటువైపు ఆడాలనుకుంటే ఆటువైపు ఈజీగా షాట్‌లు ఆడాడు. మిగితా ఆటగాళ్లు పంత్‌లా ఆడలేకపోయారు. రిషబ్ తొలి ఇన్నింగ్స్‌లో 60, రెండో ఇన్నింగ్స్‌లో 64 పరుగులు చేశాడు. అతడు ఐపీఎల్ వేలంలో భారీ ధరకు అమ్ముడుపోతాడు. పంత్ రూ.25 కోట్లకు అమ్ముడుపోతాడని అంతా అనుకుంటున్నారు. కానీ నావరకు అయితే పంత్‌కు రూ. 50 కోట్లు ఇచ్చి తీసుకున్నా తప్పులేదు అని తన యూట్యూబ్ ఛానల్‌లో అలీ పేర్కొన్నాడు. కాగా ఐపీఎల్-2025 సీజన్‌కు ముందు రిషబ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ విడిచిపెట్టిన సంగతి తెలిసిందే.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com